


మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ఫ్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY








సంపుటి 10 | సంచిక 258 | కర్నూలు | ఆదివారం అక్టోబర్ 19 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# స్వచ్ఛతలో ఎపికి గుర్తింపు

**గూగుల్‌తో ప్రత్యక్షంగా, పరోక్షంగా 2లక్షల ఉద్యోగాలు**

**కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు**



శ్రీకాకుళం,అక్టోబర్ 18(శ్రీచక్ర) స్వచ్ఛతలో ఏపీకి దేశ వ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. స్వచ్ఛాంధ్ర సేవా కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. సూర్యభగవానుడి పరిసరాల్లో స్వచ్ఛతా కార్యక్రమం చేశామని.. 25 లక్షల మొక్కలు నాటామని తెలిపారు. సైకిల్ ట్రాక్‌లు నగరంలో ఏర్పాటు చేస్తామని.. సైకిల్ ఫర్ సండే సైకిల్ రూట్‌లను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. గూగుల్ ఓ చరిత్రాత్మకమైన పెట్టుబడి అని.. న భూతో న భవిష్యత్ అంటూ పేర్కొన్నారు. గూగుల్‌ను రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు మంత్రి లోకేష్ విశేషమైన కృషి చేశారని కొనియాడారు. దీని ద్వారా 1,88,000 వేల ఉద్యోగాలు డైరెక్ట్‌గా, ఇండైరెక్ట్‌గా రానున్నాయన్నారు కేంద్రమంత్రి .డేటా సెంటర్‌కు అనుబంధంగా పవర్, వాటర్, ఫుడ్ ఇండస్ట్రీలు వస్తాయని తెలిపారు. గూగుల్ రావడం చూసి వైసీపీ వారు జీర్ణించుకోలేక పోతున్నారని.. విమర్శిస్తున్నారని మండిపడ్డారు. 5 ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం ఒక్క పెట్టుబడి తేలేదని విమర్శించారు. ప్రతిపక్షంలో కూర్చుని బ్రాండ్ ఏపీ పేరును సర్వనాశనం చేస్తున్నారని ్ ÷ర్ అయ్యారు. వైసీపీ ఎన్ని విమర్శలు చేస్తుంటే అంతగా వారి అవివేకం, అజ్ఞానం ప్రజలకు తెలుస్తాయన్నారు. అన్ని జిల్లాలకు ఐటీ విస్తరించాలని శ్రీకాకుళం జిల్లాలో కూడా క్లస్టర్‌లు గుర్తించామని చెప్పారు. ఫ్యూచర్ టెక్నాలజీ కంపెనీలను అన్ని జిల్లాలకు తీసుకొస్తామన్నారు. నవంబర్‌లో సీఐఐ సమ్మిట్‌లో అనేక ఒప్పందాలు జరగనున్నాయని వెల్లడించారు. పలాసలో కార్గో ఎయిర్పోర్ట్ వల్ల ఎవరికీ అన్యాయం జరగదని స్పష్టం చేశారు. అందరికీ న్యాయం చేసి ఎయిర్పోర్ట్‌ను ముందుకు తీసుకువెళ్తామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# జీఎస్టీ సంస్కరణలతో దేశంలో కొనుగోళ్ల జోరు

**అనుకున్న దాన్ని మించి ప్రజలకు మేలు**

**మీడియాతో ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్**

న్యూఢిల్లీ,అక్టోబర్18(శ్రీచక్ర) : ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త జీఎస్టీ సంస్కరణల వల్ల దేశంలో కొనుగోళ్లు పెరుగుతున్నాయని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. తాము అనుకున్న దానికన్న ఎక్కువగానే ప్రజలకు మేలు జరుగుతోందన్నారు. దసరా సమయంలో ప్రజలు రికార్డు స్థాయిలో చేసిన కొనుగోళ్ల ద్వారా సంస్కరణల ప్రభావం కనిపిస్తోందని చెప్పారు. జీఎస్టీ 2.0పై కేంద్రమంత్రులు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. సెప్టెంబర్ 22న తీసుకువచ్చిన సంస్కరణల వల్ల వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలు ఊహించిన దానికంటే ఎక్కువ పన్ను తగ్గింపులు చేపట్టామన్నారు. అందువల్లే వినియోగదారులు ఆశించిన దానికంటే ఎక్కువ ప్రయోజనాలను పొందుతున్నారన్నారు. జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్ (ఖతాబీబర ఉనాజీ), అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలతో దేశమంతా పండగ వాతావరణం నెలకొందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సంస్కరణలు దేశ ప్రజలకు ప్రధాని మోదీ ఇచ్చిన దీపావళి కానుక అని పీయూష్ గోయల్ అన్నారు. జీఎస్టీ డబుల్ ధమాకాతో మోదీ దేశప్రజల ఇంటికి లక్ష్మీదేవిని తీసుకువచ్చారన్నారు. జీఎస్టీ సంస్కరణలు అన్ని రంగాల్లో ఉత్సాహాన్ని తీసుకువచ్చాయని..వీటితో దేశంలోని అన్ని రంగాలు లాభపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి అశ్విని




వైష్ణవ్ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణ సమయంలో దేశంలో వినియోగం, డిమాండ్ ఎలా పెరుగుతుందనే దాని గురించి అనేక అంచనాలు రూపొందించినట్లు తెలిపారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలో వినియోగం పెరుగుతోందని.. ఈ ఏడాది దాదాపు రూ. 20 లక్షల కోట్ల అదనపు వినియోగం జరిగే అవకాశం ఉందని అన్నారు. అమెరికాకు స్మార్ట్‌ఫోన్‌లను ఎగుమతి చేయడంలో భారత్ తన పొరుగు దేశాన్ని అధిగమించిందని చైనాను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇది దేశం సాధించిన అతిపెద్ద విజయమన్నారు. స్మార్ట్‌ఫోన్లు తయారు చేసే పలు అతిపెద్ద కంపెనీలు వాటి తయారీలో దాదాపు 20శాతాన్ని భారత్‌లోనే చేపడుతున్నాయని పేర్కొన్నారు.

# నేటినుంచి ఆస్ట్రేలియ పర్యటనకు లోకేశ్

**సిఐఐ సదస్సుకు పెద్దెత్తున ప్రచారం**

అమరావతి,అక్టోబర్ 18(శ్రీచక్ర) : ఏపీ విద్యా,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నేటినుంచి ఆస్ట్రేలియాలో పర్యటించనున్నారు. ఈనెల 19 నుంచి 24 వరకు ఆరు రోజులపాటు ఆస్ట్రేలియాలో లోకేష్ పర్యటిస్తారు. ఈ మేరకు మంత్రి ఆస్ట్రేలియా పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఇందులో భాగంగా ఆస్ట్రేలియా వర్సిటీల్లో అధునాతన బోధనా వద్ధతులపై అధ్యయనం చేయనున్నారు. సీఐఐ పార్ట్‌నర్ షిప్ సమ్మిట్ విజయవంతంపై రోడ్ షోలకు మంత్రి లోకేష్ హాజరుకానున్నారు. కాగా.. ఏపీకి భారీ పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా మంత్రి లోకేష్ ఇప్పటికే వివిధ దేశాల్లో పర్యటించిన



విషయం తెలిసిందే. ఆయా పర్యటనలు విజయవంతమై అనేక కీలక పెట్టుబడులను రాష్ట్రానికి తీసువచ్చారు. తాజాగా ఇప్పుడు ఆస్ట్రేలియాలో మంత్రి లోకేష్ పర్యటించనున్నారు. ఆదివారం నుంచే ఈ పర్యటన కొనసాగనుంది. ఆస్ట్రేలియా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్‌లో పాల్గొనాలని లోకేష్‌కు ఢిల్లీలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ ప్రత్యేక ఆహ్వాన లేఖను పంపిన విషయం తెలిసిందే.

# నిధుల కొరత ఉన్నా నెట్టుకు వస్తున్నాం

**స్వచ్ఛాంధ్రలో ప్రతినెలా ఒక థీమ్‌తో వెళుతున్నాం**

**పురపాలక శాఖ మంత్రి నారాయణ వెల్లడి**

విజయవాడ,అక్టోబర్ 18(శ్రీచక్ర) : నగరంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..తూర్పు నియోజకవర్గంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొనటం జరిగిందని.. ఈ కార్యక్రమాన్ని 2014లో సీఎం చంద్రబాబు ప్రారంభించినట్లు గుర్తుచేశారు. పీఎం మోదీ ఏ నిబంధనలు అయితే పెట్టారో అవే స్వచ్ఛాంధ్రలో ఉన్నాయని తెలిపారు. ప్రతి నెల 3వ శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ఉంటుందని.. ప్రతి నెల ఒక థీమ్‌తో ముందుకు వెళు న్నామన్నారు. కాలుష్య నివారణ , సోలార్, గ్రీన్ ఎనర్జీ, సూర్య ఘర్ వంటి వాటిపై అవగాహన



కల్పించడం జరుగుతుందని వెల్లడించారు. సూర్య ఘర్‌లో ప్రతి ఒక్కరికి సబ్సిడీ ఉంటుందని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీలకు పూర్తి స్థాయిలో సబ్సీడీ అందిస్తున్నామని తెలిపారు. డ్రైనేజ్ వాటర్‌ను కాల్వలోకి మళ్ళించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. 2014, 2019 లో అనేక స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు చేపట్టామని.. కానీ 2019, 2024 మధ్య స్వచ్ఛాంధ్రను పక్కన పెట్టారని మండిపడ్డారు. మళ్ళీ 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి స్వచ్ఛాంధ్రను పట్టాలు ఎక్కించడం జరిగిందన్నారు. మున్సిపలిటీలో లైట్స్, రోడ్డుపై దృష్టిపెట్టామని చెప్పారు. నిధుల కొరత ఉన్న మాట వాస్తవమని.. గత ప్రభుత్వం చేసిన 10 లక్షల కోట్ల అప్పులు ఉన్నందున కొంత ఇబ్బంది ఉందన్నారు.

# అమీన్ పీర్ దర్గా ఉత్సవాలు.. సీఎం చంద్రబాబుకు ఆహ్వానం

కడప, అక్టోబర్ 18: అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు హాజరుకావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ఆహ్వానం అందింది. ఈ మేరకు ముఖ్యమంత్రిని కడప అమీన్ పీర్ దర్గా పీఠాధిపతి హజ్రత్ కేఎస్ఎస్ హరిఫుల్లా హుస్సేనీ కలిసి ఆహ్వానం అందజేశారు. వచ్చే నెల 5వ తేదీ నుంచి 10వ తేదీ వరకూ ఈ ఉర్సు మహోత్సవాలు జరుగుతున్నాయని.. ఈ ఉత్సవాలకు తప్పనిసరిగా హాజరుకావాలని ముఖ్యమంత్రిని కోరారు.హజ్రత్ కేఎస్ఎస్ హరిఫుల్లా హుస్సేనీతో సీఎం చంద్రబాబు కాసేపు ముచ్చటించారు. ఉర్సు మహోత్సవ ఏర్పాట్లు ఏ విధంగా జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవానికి సహకారం అందించాలని సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. సీఎం కలిసిన వారిలో అమీన్ పీర్ దర్గా మేనేజర్ మొహమ్మద్ అలీ ఖాన్, బాఖీ ఉల్లాఖాన్ తదితరులు ఉన్నారు.



# అసహ్యించుకునేలా వైకాపా అసత్య ప్రచారాలు

**ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి వేల కోట్ల దోపిడీ**

**కల్తీ మద్యంపై వైకాపా మాట్లాడడం సిగ్గుచేటు**

**చంద్రబాబు పాలనతో అభివృద్ధిలో దూకుడు**

**మీడియా సమావేశంలో మంత్రి పార్థసారథి**



విజయవాడ,అక్టోబర్18(శ్రీచక్ర) : ప్రజలు అసహ్యించుకునేలా వైకాపా అసత్యాలు చెబుతోందని మంత్రి పార్థసారథి అన్నారు. ప్రపంచమంతా ఏపీ దిశగా చూస్తుంటే.. వైకాపా మాత్రం అసత్యాలు మాట్లాడుతోందని విమర్శించారు. నకిలీ మద్యంపై కూటమి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ విషయంలో ఎవర్నీ వదిలిపెట్టేదిలేదన్నారు. గత ప్రభుత్వ నేతలు ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి రూ.వేల కోట్లు దోచుకున్నారని విమర్శించారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు సమర్థపాలన చూసి ఏపీకి పరిశ్రమలు వస్తున్నాయన్నారు. ప్రజల్లో వైషమ్యాలు రెచ్చగొట్టేలా వైకాపా నేతలు ప్రవర్తిస్తున్నారు. రాజకీయ లబ్ది కోసం ప్రయత్నిస్తున్నారు. కల్తీ మద్యంపై వైకాపా నేతలు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది. వైకాపా హయాంలో నాసిరకం మద్యం వల్ల ప్రజలు అనారోగ్యం పాలయ్యారు. నకిలీ మద్యాన్ని మా ప్రభుత్వం ఉక్కుపాదంతో అణిచివేస్తోంది. సిట్ రిపోర్టుకు అనుగుణంగా తదుపరి చర్యలు ఉంటాయని పార్థసారథి పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిపై ప్రపంచ వ్యాప్తంగా చర్చ జరుగుతోందని మంత్రి పార్థసారథి అన్నారు. గోబెల్స్ సిగ్గుపడేలా అభివృద్ధి జరుగుతోందన్నారు. వైసీపీ అసత్య ఆరోపణలు చేస్తోందని మండిపడ్డారు. బుద్ధి చెప్పారో ఎన్నికల్లో చూశామన్నారు మంత్రి. మద్యం కుంభకోణాల్లో వాస్తవాలు బయటపడుతున్నాయని.. దీనితో కల్తీ మద్యం పేరిట డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. నాటి వైసీపీ పాలనలో మద్యంలో కూడా హానికర పదార్థాలు ఉన్నాయని రిపోర్ట్ వచ్చిందని వెల్లడించారు. అయితే ఈరోజు మద్యం పరీక్షల్లో హానికర పదార్థాలు లేవని రిపోర్ట్ వచ్చిందని.. అది కూటమి ప్రభుత్వ నిష్పక్ష ధోరణి అని చెప్పుకొచ్చారు. కల్తీ మద్యంపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. టీడీపీ నేతలున్నా పార్టీ నుంచి ఇప్పటికే సస్పెండ్ చేశామని అన్నారు. కల్తీ మద్యాన్ని అరికట్టాలని ప్రభుత్వ సురక్ష యాప్ తీసుకొచ్చిందని తెలిపారు.

# డోస్ పెంచిన ట్రంప్.. 9వ యుద్ధాన్ని ఆపడానికి రెడీ..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ డోస్ పెంచారు. దేశాల మధ్య యుద్ధాలు ఆపటంలో తనకు తానే సాటి అని నొక్కి వక్కాణిస్తున్నారు. యుద్ధాలు ఆపటం అంటే తనకు మహా ఇష్టం అని అంటున్నారు. పాకిస్తాన్, అఫ్ఘనిస్తాన్ దేశాల మధ్య యుద్ధం ఆపటం తనకు చాలా సులభమని చెబుతున్నారు. శుక్రవారం వైట్ హౌస్‌లో



జరిగిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ట్రంప్ మాట్లాడుతూ.. 'నేను ఇప్పటి వరకు ఎనిమిది యుద్ధాలను ఆపాను.పాకిస్తాన్ – అఫ్ఘనిస్తాన్ దేశాల మధ్య యుద్ధాన్ని ఆపాలని నేను అనుకుంటే అది నాకు చాలా సులభం. ఓ వైపు నాకు దేశాన్ని నడపాల్సిన బాధ్యత ఉ ది. కానీ, నాకు యుద్ధాలు ఆపటం అంటే భలే ఇష్టం. రువాండా, ంగో యుద్ధం కావచ్చు.. ఇండియా, పాకిస్తాన్ యుద్ధం కావచ్చు. ను యుద్ధాన్ని ఆపిన ప్రతీ సారి 'మీరు ఇంకో యుద్ధాన్ని ఆపారంటే బెల్ బహుమతి వస్తుంది' అని అంటూ ఉన్నారు.కానీ, నాకు మాత్రం బెల్ రావటం లేదు. నేను కాపాడటం కోసం యుద్ధాలు ఆపుతున్నాను. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ యుద్ధం మాత్రం తొమ్మిదవది అవుతుంది. యుద్ధం ఆపిన అధ్యక్షుడు ఇప్పటి వరకు ఎవ్వరూ లేరు. జార్జ్ బుష్ ఓ యుద్ధం చేశారు. కానీ, నేను మిలియన్ల మంది జనాల ప్రాణాలు కాపాడాను' అని అన్నారు. ఇండియా, పాకిస్తాన్ యుద్ధం గురించి కేవలం వైట్‌హౌస్‌లో మాత్రమే కాదు.. ఎక్కడికెళ్లినా తప్పకుండా చెబుతున్నారు. ఇండియా మాత్రం ట్రంప్ వ్యాఖ్యల్ని మొదటి నుంచి ఖండిస్తూనే వస్తోంది. ట్రంప్ కారణంగా యుద్ధం ఆపలేదని చెబుతోంది.

## సంపాదకీయం

# కాంగ్రెస్ ముసుగు తొలగుతోంది.!

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తోంది. త్వరలోనే అంటే డిసెబర్‌లో రెండేళ్ల వార్షికోత్సవాలు ఘనంగా జరుపుకోవాలని నిర్ణయించింది. ఈ క్రమంలో పార్టీలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. ప్రభుత్వంలో,పార్టీలో ఎవరికి వారే యమునాతీరే అన్నచందంగా వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ అసలురంగు మెల్లగా బయలకు వస్తోంది. అధికారంలో ఉంటే అవినీతి అన్నది దానిచుట్టూ పెనవేసు కుంటుంది. మంత్రుల అవినీతిపై ఊరూవాడా గుసగుసలు ఎక్కువయ్యాయి. బిఆర్ఎస్ అవినీతి గురించి తిట్టిపోస్తున్నా... రెండేళ్ల కాలంలో ఒక్కటీ రుజువు చేయలేదు. ఒక్కరిపైనా చర్య తీసుకోలేదు. ప్రచారం కోసం మాత్రం అవినీతిని వాడుకుంటున్నారు. ఇకపోతే సిఎం రేవంత్ రెడ్డి కూడా తనమానాన తన పనులు చేసుకుంటూ పోతున్నట్లుగా ఉంది. ఇటీవల మంత్రుల మధ్య కులపంచాయితీ మొదలయ్యింది. పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ కుమార్ మధ్య పంచాయితీ సద్దుమణిగిందని అనిపించారు. అడ్లూరి, వివేక మధ్యన కూడా గొడవలు ఉన్నాయి. మంత్రుల్లో ఒకరంటే ఒకరికి గిట్టడం లేదు. ఇకపోతే బిసిలకు 42శాతం రిజర్వేషన్ల అమలు విషయంలో అట్టర్ ఫ్లాప్ అయ్యారు. అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిన తరవాత జివో ఇవ్వడం, హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో కేసుల వేయడం ద్వారా కాంగ్రెస్ అపరిపక్వ విధానాలు తేటతెల్లం అయ్యాయి. ఓ రకంగా పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇస్తూ ముందుకు సాగివుంటే ఇంత పంచాయితీ వచ్చేది కాదు. ఈ విషయంలో కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృధా చేశారు. దీనిపై ఎంతధనం వెచ్చించారో ప్రజలకు చెప్పాలి. హైకోర్టు, సుప్రీంకోర్టు, లాయర్లు, మంత్రుల ఢిల్లీ పర్యటనల ఖర్చులు తెలియచేసి నిజాయితీ చూపాలి. ఇకపోతే ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అనర్హులకు కేటాయించారంటూ పలు జిల్లాల్లో ప్రజలు రోడ్డెక్కి నిలదీస్తున్నారు. కిలో రూపాయికి సన్న బియ్యం దాదాపు అందరికీ ముడుతున్నాయి. అందువల్ల పంచాయితీ రావడం లేదు. దుబారాను ఎలాగూ పట్టించుకోరన్నది తేలింది. ఇకపోతే మంత్రులపై వస్తున్న అవినీతిపైనా చర్చించాలి. కానీ చెప్పడం లేదు. ఇచ్చిన హామీలంటూ అనేకం అమలు చేయలేదు. కనీసం గ్రామస్థాయిలో ఉన్న సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలన్న బాధ్యతను కూడా ప్రభుత్వం ప్రదర్శించడం లేదు. వర్షాలకు రోడ్లు అధ్వాన్నంగా మారాయి. ఎక్కడా తట్టెడు మన్ను పోయడం లేదు. ఉద్యోగుల్లో అవినీతి పెరిగింది. డబ్బులు లేనిదే ఫైలు కదలడం లేదు. ఎసిబి నామమాత్రపు దాడులను ఉద్యోగులు లెక్కచేయడం లేదు. ఇక కొత్తగా కొండా సురేఖ వ్యవహారం ఇప్పుడు నడుస్తోంది.ఆమె అవినీతిలో కూరుకుపోతున్న వైనం బాహాటంగా వినవస్తోంది. ఇటీవల జరుగుతున్న వరుస పరిణామాలు చూస్తుంటే అవుననే అనిపిస్తున్నది. దీనికితోడు సిఎం, మంత్రులు తనపై కక్షకట్టారని కొండా దంపతులు, కుటుంబం కూడా ఆరోపిస్తోంది.తాజాగా కేబినేట్‌కు డుమ్మా కొట్టారు. మొన్నటికి మొన్న మేడారం సమీక్షకు కూడా దూరంగా ఉన్నారు. రేవంత్‌రెడ్డి బుధవారం పరామర్శ పేరుతో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులందరూ హాజరైనా మంత్రి కొండా సురేఖ మాత్రం ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. ఆమె ప్రాతినిధ్యం వహిస్తున్న దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టే పనుల్లో ఆమె ప్రమేయం లేకుండా ఇన్‌చార్జి మంత్రి పేరుతో పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నీ తానై వ్యవహరిస్తుండటం మంత్రి సురేఖకు ఆగ్రహం తెప్పించిందని అంటున్నారు. దీనికి తోడు మేడారం టెండర్ల లీకు వ్యవహారంలో సురేఖ ఓఎస్డీ సుమంత్ పాత్ర ఉన్నదనే అనుమానంతో ప్రభుత్వం ఆయనను ఆ పోస్టు నుంచి తొలగించింది. సుమంత్ కొండా సురేఖ నివాసంలోనే ఉన్నారన్న సమాచారంతో బుధవారం రాత్రి టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంత్రి ఇంటికి వెళ్లారు. ఈ పరిణామాలన్నింటి వెనుక సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి ఉన్నారని కొండా సురేఖ కుమార్తె సుస్మితాపటేల్ ఆరోపించారు. ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున కుటుంబంపై సురేఖ చేసిన వ్యాఖ్యల నుంచి ఆమె ఓఎస్డీ తొలగింపు వరకు చోటుచేసుకుంటున్న పరిణామాలు సంచలనంగా మారాయి. అయితే, ప్రతి ఘటనను తనకు అనుకూలంగా మలచుకున్న కొండా సురేఖ ఈసారి మాత్రం తమను 'రెడ్డి' సామాజికవర్గం టార్గెట్ చేసిందని ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి ముసలం పుట్టిందా అన్ని చర్చ సాగుతోంది. ఇన్నాళ్లూ గుట్టుగా సాగిన అవినీతి బయట ప్రజల్లో చర్చకు దారితీస్తోంది. మంత్రుల మధ్య వివాదాలు, కొండా సురేఖ వర్సెస్ పొంగులేటి, మేడారం టెండర్లు.. ఇలా కొన్నిరోజులుగా బయటికి వచ్చినవన్నీ కొన్ని మాత్రమే. కానీ, తెరవెనక అవినీతి అనకొండలు ఉన్నట్టు మంత్రి కొండా సురేఖ ఓఎస్డీ సుమంత్ వ్యవహారంతో బయట పడింది. మేడారం టెండర్ల నేపథ్యంలో మంత్రుల మధ్య విబేధాలు బయటపడినట్టు కనిపిస్తున్నా..ఈ వ్యవహారం కొండా సురేఖ చుట్టే తిరిగిందని ప్రచారం జరుగుతున్నది. సూర్యాపేట జిల్లాలోని సున్నపురాయి గనులను నిబంధనలకు విరుద్ధంగా రెండు సిమెంటు కంపెనీలకు కట్టబెట్టడంతో వచ్చిన ముడుపుల వ్యవహారమని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఇకపోతే దక్కన్ సిమెంట్ కంపెనీపై అక్రమ మైనింగ్ వ్యవహారంలో భారీ జరిమానా పడినట్టు సమాచారం. మైనింగ్‌లో గనులతో పాటు అటవీ శాఖకు కూడా సంబంధం ఉంటుంది. మంత్రి కొండాకు ఉప్పందడంతో ప్రత్యేక దృష్టి పెట్టినట్టు తెలుస్తున్నది. ఈక్రమంలోనే సుమంత్ రంగంలోకి దిగి కంపెనీతో డీల్‌కు ప్రయత్నించాడనే ఆరోపణలున్నాయి.

# స్వచ్ఛమైన గాలి, మంచి వాతావరణం కోసం విరివిగా మొక్కలు నాటుదాం

**వ్యర్థాల ఉత్పత్తిని తగ్గించి ప్రతిఒక్కరు మొక్కలను పెంచాలి : స్వచ్ఛ దీపావళి గ్రీన్ దీపావళి మనమందరం కాలుష్యం లేకుండా పర్యావరణాన్ని కాపాడాలి: జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ .**





తిరుపతి,అక్టోబర్ 18(శ్రీచక్ర): స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా తిరుపతి నగరపాలక సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీమతి ఎన్.మౌర్య మరియు ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ స్వచ్ఛమైన గాలి, మంచి వాతావరణం కోసం ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. అనంతరం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పై అందరిచేత ప్రతిజ్ఞ జిల్లా కలెక్టర్ చేపించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల కార్యక్రమం " స్వచ్ఛమైన గాలి ? కాలువ్య రహిత నగరం" అనే థీమ్‌తో ప్రారంభమవుతుందన్నారు . ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా నేడు తిరుపతి నగరపాలక సంస్థ అధ్వర్యంలో నెహ్రూ మునిసిపల్ గ్రౌండ్ నందు ఏర్పాటు చేసిన "స్వర్ణాంధ్ర?స్వచ్ఛాంధ్రలో నందు పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం ను నిర్వహించి స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యమైన జీవనం కొరకు శుభ్రమైన గాలిని ఉపయోగించండం కోసం మరిన్ని చెట్లను పెంచాలని అప్పుడే స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర దిశగా ముందుకు వెళ్ళుటకు అవకాశం ఉంటుందని తెలిపారు.వ్యర్థాల ఉత్పత్తిని తగ్గించి ప్రతిఒక్కరు మొక్కలను పెంచె విదానాన్ని అవలంభించుకోవాలని తెలిపారు. దీపావళి సమీపిస్తున్నందున టపాసుల వల్ల కలిగే గాలి కాలుష్యాన్ని తగ్గించడమే ఈ నెల ప్రధాన లక్ష్యం అన్నారు.ప్రతి వార్డులో క్రాకర్ పొల్యూషన్ తగ్గించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించాలనన్నారు.స్వచ్ఛ దీపావళి గ్రీన్ దీపావళి అని ఈ దీపావళికి మనమందరం పర్యావరణ అనుకూలమైన దీపాలు మరియు కొవ్వొత్తులను ఉపయోగించుకోవాలని,కాలుష్య నివారణ దిశగా ప్రజలు ముందుకు వెళ్ళాలని తెలిపారు. ప్రతి ఒక్కరు దగ్గరగా ప్రదేశాలకు వాహనముల ద్వార కాకుండా నడక ద్వార వెళ్ళుట వలన కాలుష్యాన్ని తగ్గించి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చాన్నారు.స్థానిక తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ "స్వర్ణాంధ్ర?స్వచ్ఛాంధ్రలో భాగంగా తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో పరిశుభ్రత పాటించడం అత్యంత అవసరమైందని ప్రతి నెల మూడవ శనివారం పర్యావరణహిత కార్యక్రమాలు నిరంతరంగా జరుగుతున్నాయన్నారు. గత ఆరు నెలలుగా ప్రజల, ఉపాధ్యాయుల, అధికారులు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి," అని తెలిపారు."గత నెలలో పార్కు ప్రాంతాల్లో శుభ్రత కార్యక్రమాలు, మొక్కల నాటడం వంటి చర్యల ద్వారా పరిశుభ్రమైన గాలి వాతావరణం సృష్టించడమే మా లక్ష్యం. ఈ నెల కార్యక్రమం 'క్లీన్ ఎయిర్ ? పొల్యూషన్ ఫ్రీ సిటీ ' అనే థీమ్‌తో ప్రారంభమవుతోంది. గాలి కాలుష్యం తగ్గించడానికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను తీసుకోవాలని సూచించారు."మంచి గాలి ఉన్నచోటే ఆరోగ్యం ఉంటుంది. నేడు పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించాలంటే మనందరం చెట్లు నాటాలని గౌరవ ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి, మంత్రివర్యులు లోకేష్ రాష్ట్రాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా మలచాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాలను ప్రతీ నెల మూడవ శనివారం నిర్వహిస్తున్నారన్నారు. "ఈరోజు మున్సిపల్ పరిధిలో ఎన్డీఏ కూటమి నాయకులు, మున్సిపల్ కమిషనర్,అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ కలిసి ఈ సత్కార్యానికి శ్రీకారం చుట్టారని, ప్రజల భాగస్వామ్యంతోనే ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు.మున్సిపల్ కమిషనర్ ఎన్. మౌర్య మాట్లాడుతూ స్వర్ణాంధ్ర?స్వచ్ఛాంధ్ర కార్యక్రమం కింద ప్రతి నెల మూడవ శనివారంనాడు ఒక థీమ్ ఆధారిత అవగాహన కార్యక్రమం నిర్వహించబడుతోందని. ఈ నెలలో 'క్లీన్ ఎయిర్ ? పొల్యూషన్ ఫ్రీ సిటీ ' అనే అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం జరుగుతోందని తెలిపారు."దీపావళి సమీపిస్తున్నందున టపాసుల వల్ల కలిగే గాలి కాలుష్యాన్ని తగ్గించడమే ఈ నెల ప్రధాన లక్ష్యం. ప్రతి వార్డులో క్రాకర్ పొల్యూషన్ తగ్గించేందుకు ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం. ప్రజలు వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని తగ్గించి,పబ్లిక్ ట్రాన్స్పోర్ట్, నడక,సైకిల్ వంటి పర్యావరణహిత మార్గాలను ఉపయోగించాలని,చిన్న దూరాలకు కార్ లేదా బైక్ వాడకుండా నడిచి వెళ్లడం అలవాటు చేసుకోవడం ద్వారా కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించవచ్చు," అని పేర్కొన్నారు. "పర్యావరణ పరిరక్షణలో భాగంగా నగరంలోని కొత్త భవనాల అనుమతులలో రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్ ఏర్పాటు తప్పనిసరి చేశారు. సోలార్ వినియోగం పెరగడం వల్ల విద్యుత్ వినియోగం తగ్గి,శక్తి సంరక్షణ సాధ్యమవుతుందన్నారు.అనంతరం నెహ్రూ మైదానంలో ఏర్పాటు చేసిన టపాసుల దుకాణాలను పరిశిలించి తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు,తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య,ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశిలించి దుకాణా దారులకు జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణ, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్. సి. మునికృష్ణ, కార్పొరేటర్ నారాయణ, గంగమ్మ గుడి చైర్మన్ మహేష్, ఎస్సీ కార్పొరేషన్ మెంబెర్ కుమారమ్మ,డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి,హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, నగరపాలక సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీల అభివృద్ధికి రూ.5.50 కోట్లు మంజూరుఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వెల్లడి.



సత్యవేడు,అక్టోబర్ 18(శ్రీచక్ర):సత్యవేడు నియోజకవర్గ అభివృద్ధి పై ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శనివారం జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్ ను కలిసి సమాలోచన చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు కు,జిల్లా అధికారులకు ఎమ్మెల్యే ఆదిమూలం దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్యవేడు నియోజకవర్గంలో సచివాలయం భవనాలు లేని చోట నూతన 17 పంచాయితీ భవనాలు నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యిందన్నారు.ప్రతి పంచాయితీ భవనం నిర్మాణానికి 32 లక్షలు చొప్పున మొత్తం రూ.5.44 కోట్లు ను ప్రభుత్వం విచారణ విడుదల చేసిందన్నారు.ఎస్సీ జనాభా ఎక్కువ ఉన్న పంచాయతీలలో త్రాగునీరు, పైప్ లైన్, స్మశానానికి రోడ్డు, మురికి కాలువ వంటి మౌలిక సదుపాయాలు కల్పన కు రూ.20 లక్షలు చొప్పున నిధులు మంజూరు అయ్యిందని ఎమ్మెల్యే వివరించారు.స్థానిక ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులను కలిసి వెంటనే పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోనేటి అదిమూలం కోరారు.పంచాయితీరాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రభుత్వం విడుదల చేసిన నిధులు సద్వినియోగం అయ్యేలా చూడాలన్నారు.అనంతరం సోషల్ వెల్ఫేర్ డీడీ విక్రమ్ రెడ్డి, స్కిల్ డెవలప్మెంట్ అధికారులు ఎమ్మెల్యేను కలిసి జాబ్ మేళా నిర్వహణ, సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధి పై చర్చించారు.జిల్లా కలెక్టర్, అధికారులు తన వినతులకు సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వెల్లడించారు.

## టపాసుల విక్రయదారులు నిబంధనలు పాటించాలి : తాహసిల్దార్ జయ జయ రావు





కోటఅక్టోబర్ 18 (శ్రీ చక్ర): కోట మండలలోని టపాసుల దుకాణాదారులు నిబంధనల ప్రకారం అమ్మకాల జరపాలని తాహాసిల్దార్ కటారి జయ జయ రావు తెలిపారు.ఈ సందర్భంగా శనివారం కోట,విద్యానగర్, వెంకన్నపాలెం 17 టపాసుల దుకాణాదారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.దుకాణాలు నిర్వహించు స్థలం,ఏర్పాట్లు,దుకాణదారు లకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.పలు విషయాలు వారితో చర్చించారు.ఈసందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూటపాసుల దుకాణాదారులు షాపుకు షాపుకు మధ్య దూరము ఉంచాలన్నారు.ప్రతి దుకాణాదారుడు డ్రమ్ము నిండా నీరు ,ఇసుక,అనుకోని విపత్తు జరిగితే వెంటనే అదుపు చేసేందుకు ఫైర్ కిట్టు దగ్గర ఉంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు,ఫైర్ సిబ్బంది, ఎస్సై పవన్ కుమార్, డిప్యూటీ తాహసిల్దార్ మల్లికార్జునరావు.ఫైర్ సిబ్బంది,టపాసుల దుకాణా దారులు పాల్గొన్నారు.

## తిరుపతిలో వైభవంగా ధన్వంతరి జయంతి వేడుకలు



తిరుపతి, అక్టోబర్18(శ్రీచక్ర): తిరుపతిలో శ్రీ ధన్వంతరి జయంతి వేడుకలు బీజేపీ ఆధ్వర్యంలో సౌందర్యం, సంజీవనం, సంగీతం నినాదాలతో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఆరోగ్యదాత శ్రీ ధన్వంతరి స్వామివారికి హోమం, ప్రత్యేక పూజలు, అభిషేకాలు వైభవంగా జరిగాయి.బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, రాజ్యసభ సభ్యులు, పాకా వెంకటసత్యనారాయణ,టీటీడీ బోర్డు సభ్యులు భానుప్రకాష్ రెడ్డి, ప్రముఖ సంగీత దర్శకురాలు ఎంఎం శ్రీలేఖ,జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, ముఖ్య అతిధులుగా హాజరయి ధన్వంతరీ ఆవిర్భావ వైభవం, ఉనికిని వివరించారు.ఈ సందర్భంగా ప్రసిద్ధ గాయని ఎం.ఎం. శ్రీలేఖ సుశ్రావ్యంగా ఆలపించిన భజనలు, సాంప్రదాయ గానాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఆమె గానం ధన్వంతరి మహిమను ప్రతిబింబించగా, భక్తులు సంగీత మాధుర్యంలో తేలిపోయారు.అతిథులు మంగళవాయిద్య నిపుణులను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సంగీత రంగాల్లో సేవలందిస్తున్న పలువురు వ్యక్తులకు ప్రత్యేక సన్మానాలు చేశారు.అదేవిధంగా, ప్రస్తుతం శిక్షణ పొందుతున్న విద్యార్థులకు జ్ఞాపికలను అందజేసి ప్రోత్సాహం కల్పించారు.ఆరోగ్యమే మహాభాగ్యం అనే సందేశంతో కార్యక్రమం సాగింది.ఆయుర్వేద వైద్యులు, వేదపండితులు ధన్వంతరి తత్వాన్ని వివరించి, నిత్యజీవితంలో ఆయుర్వేద విధానాల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.కోలా ఆనంద్,అశోక్ రాజు,నాగోతు రమేష్ నాయుడు,దయాకర్ రెడ్డి,మధుకర్,రంగల గోపి శ్రీనివాన్,సామంచి శ్రీనివాస్, చంద్రప్ప,గుత్తి త్యాగరాజు, సూరిబాబు,చల్లా శ్రీనివాసులు,బీజేపీ జిల్లా కార్యర్గసభ్యులు, నాయకులు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని భక్తిని చాటుకున్నారు.

## ప్రజలకు ఉపయోగకరమైన అభివృద్ధి పనులతో కూడిన జాబితా సిద్ధం చేయండి: మేయర్ శిరీష

తిరుపతి,అక్టోబర్ 18(శ్రీచక్ర)నగరంలోని ప్రజలకు ఉపయోగకరమైన అభివృద్ధి పనులతో కూడిన జాబితా(మినిట్స్)ను సిద్ధం చేయాలని నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష అధికారులకు సూచించారు. జరగబోవు కౌన్సిల్ సమావేశంలో చర్చించనున్న మినిట్స్ పై కమిషనర్ ఎన్.మౌర్య అధ్యక్షతన అన్ని విభాగాల అధికారులతో శనివారం సాయంత్రం సమీక్షా సమావేశం నిర్వహించారు. నగరంలో అన్ని వార్డులకు సంబంధించిన అభివృద్ధి పనులు తదితర వాటితో సిద్ధం చేసిన జాబితాను వివరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రామానికంగా తీసుకుని వాటిని పరిష్కరించేలా చూడాలని తెలిపారు. అలాగే అన్ని వార్డులకు ప్రాధాన్యతనిస్తూ జాబితాను సిద్ధం చేయాలని తెలిపారు. కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ ఆయా వార్డులోని కార్పొరేటర్లు ఇచ్చిన వినతులను, నగరంలో పర్యటించిన సమయంలో ప్రజలు తెలిపిన సమస్యలను, ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన వినతులను పరిష్కరించేలా జాబితా సిద్ధం చేశామని తెలిపారు. ఏవైనా మార్పులు, చేర్పులు చేసి తుది జాబితా సిద్ధం చేయాలని మేయర్ తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ ఆర్. సి. మునికృష్ణ, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపీ ఖాన్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, సర్వేయర్ కోటేశ్వర రావు, మేనేజర్ హాసిమ్, డి.ఈ లు, ఏసీపీ లు తదితరులు పాల్గొన్నారు.




# మోడరన్ విద్యాసంస్థల్లో స్వచ్ఛఆంధ్ర –స్వర్ణ ఆంధ్ర






రామచంద్రపురం, అక్టోబర్ 18( శ్రీచక్ర)రామచంద్రపురం పట్టణం మోడరన్ విద్యాసంస్థలలో శనివారం మునిసిపల్ కమిషనర్ కె. వి. ఆర్. రాజు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, రాబోయే తరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందజేసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. అనంతరం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థులచే స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ పాలపర్తి శ్వేతా మధు, మాజీ కౌన్సెలర్ అల్లం శ్రీనివాస్,డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వర్లు, ఇంటర్ ప్రిన్సిపాల్ సి. హెచ్. రాజేష్, వైస్ ప్రిన్సిపాల్ పి. ఎస్. ప్రకాష్, అకాడమిక్ అడ్వైజర్ సి. హెచ్. శ్రీనివాస్, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వాగు లో ద్వి చక్ర వాహనం బోల్తా వ్యక్తి కి గాయాలు



జీలుగుమిల్లి అక్టోబర్ 18 (శ్రీ చక్ర)ద్వి చక్ర వాహనం అదుపు తప్పి వాగు లో బోల్తా కొట్టడం తో ఒక వ్యక్తి కి గాయాలైన ఘటన మండలం లోని వంకవారిగూడెం సమీపం లో శనివారం చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇటివల కురిసిన భారీ వర్షాలకు వంకవారిగూడెం సమీపం లో కల్వర్టు కొట్టుకు పోయింది. అప్పటి నుంచి మార్జిన్ గుండా వాహనదారులు బిక్కు బిక్కు మంటూ ప్రయాణాలు సాగిస్తున్నారు. అయితే తెలంగాణ రాష్ట్రం చంద్రుగొండ నుంచి పోతురాజు అనే వ్యక్తి వాడపల్లి.కాలని లో ఉంటున్న బంధువుల ఇంటికి వచ్చి వెళ్తుండగా కల్వర్టు మార్జిన్ వద్ద ద్వి చక్ర వాహనం అదుపు తప్పి వాగు లో పడ్డాడు.ఈ ప్రమాదం లో అతనికి గాయాలయ్యాయి. స్థానికులు ద్వి చక్ర వాహనాన్ని బయటకు తీసి క్షతగాత్రుడిని స్థానిక పి హెచ్ సి తరలించారు.

# ఇంటి నిర్మాణాలను త్వరిత గతిన పూర్తి చేయాలి



జీలుగుమిల్లి అక్టోబర్ 18 ( శ్రీ చక్ర) మండల వ్యాప్తంగా వివిధ దశల్లో ఉన్న ఇళ్ళ నిర్మాణాలను త్వరిత గతిన పూర్తి చెయ్యాలని ఎంపిడిఓ నిఖిల్ మధు శరణ్ పేర్కొన్నారు. శనివారం మన ఇల్లు – మన గౌరవం' కార్యక్రమం లో భాగంగా పలు పంచాయితి లలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఏఇ హేమంత్ మాట్లాడుతూ పిఎం గ్రామీణ్,పి ఎం జన్మన్ పథకం కింద మండల వ్యాప్తంగా 832 ఇళ్లకు గాను 417 ఇళ్ల నిర్మాణాలు పూర్తవగా ఇంకా 415 వరకు ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయి. ఈ పథకానికి సంబంధించి మార్చి 2026 వరకు గడువు ముగుస్తుండటం తో అట్టి గృహాలను త్వరిత గతిన పూర్తి చేయాలని లబ్ధిదారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు సున్నం ఉషారాణి,వనమా. రాంబాబు, పైదా. ముత్యాలమ్మ, పంచాయితి కార్యదర్శి లు సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు..

# మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం. కాజులూరు ఎంపీడీవో జె. రాంబాబు





కాజులూరు, అక్టోబర్ 18( శ్రీచక్ర)ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ రక్షించుకోవాలని కాజులూరు ఎంపీడీవో జె. రాంబాబు సూచించారు. ఈ మేరకు ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కాజులూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె. రాంబాబు మాట్లాడుతూ మొక్కలు నాటడం వలన గాలి కాలుష్యం తగ్గించవచ్చని, తద్వారా స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యమైన జీవనం పొందవచ్చని కార్యక్రమంలో భాగంగా అందరికి అవగాహన కల్పించారు.అనంతరం కాజులూరు గ్రామంలో మొక్కలు నాటుదాం – పర్యావరణాన్ని సంరక్షిద్దాం అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు.అలాగే మానవహారంగా ఏర్పడి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో కాజులూరు సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, వెలుగు సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రామానుజన్ జీవితం నేటి విద్యార్థులకు స్ఫూర్తి దాయకం





రామచంద్రపురం, అక్టోబర్ 18( శ్రీచక్ర) విరుద్ధ భావాల, పరిస్థితుల సన్నివేశాల, సంగమ ప్రమేయం రామానుజన్ అని గణిత సేవా సంస్థ రామానుజన్ గణిత అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కె వి వి సత్యనారాయణ అన్నారు .స్థానిక రామానుజన్ గణిత అకాడమిలో రాజమండ్రి శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి గవర్నమెంట్ డిగ్రీ కళాశాల విద్యార్థులు రామానుజన్ గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎంతమంది విద్యార్థులు గణితోత్సాహంతో రామానుజన్ కృషిని అధ్యయనం చేస్తున్నారో ముఖ్యమని కళాశాల అధ్యాపకులు ఎం వీర్రాజు ఎమ్మెన్ చక్రవర్తి, బి భువనేశ్వరి తదితరులు ప్రసంగించారు. అకాడమీ దేశ వ్యాప్తంగా చేస్తున్న కృషిని అభినందించారు. ప్రతి విద్యార్థి గణిత దృక్పథంతో గణిత శాస్త్రవేత్తల జీవితాలు చక్కగా అధ్యయనం చేయాలని సూచించారు. కళాశాల విద్యార్థులు స్వయం కృషితో పరిశోధన, పరిశీలన భావంతో గణిత శాస్త్రాన్ని ఉన్నత రీతిలో సాధించవలసిన అవసరం ఉందని డాక్టర్ కే వి వి సత్యనారాయణ అన్నారుఈ కార్యక్రమానికి విచ్చేసిన గణిత అధ్యాపకులను మెమొంటోలతో సత్కరించారు.

## సర్పంచ్ సతీష్ రావు ఆధ్వర్యంలో స్వచ్ఛఆంధ్ర – స్వర్ణఆంధ్ర

**విద్యార్థులుతో మానవహారం ప్రతిజ్ఞ**
**సైకిళ్ళపై పురవీధుల్లో భారీ ప్రదర్శన ప్రచారం.**
**మొక్కలు నాటి కాలుష్యంపై అవగాహన.**






రామచంద్రపురం, అక్టోబర్ 18( శ్రీచక్ర).రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర దివాస్ కార్యక్రమం నిర్వహించారు.ప్రధాని మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం ప్రతీ నెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛాంధ్ర దివాన్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈశనివారం క్లీన్ ఎయిర్ థీమ్ గా గుర్తించబడిన కారణంగా కాలుష్యాన్ని, కాలుష్య సంబంధిత ఆరోగ్య సమస్యలను తగ్గించడానికి మొక్కలను నాటడం,నడక, సైక్లింగ్ చేయడం ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించడానికి గ్రామస్థులకు సర్పంచ్ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్,సిబ్బంది,గ్రామస్థులు, విద్యార్థులు కలిసి మొక్కలను నాటారు.అనంతరం గ్రామ వీధులలో సైకిల్ ర్యాలీ చేసి మెయిన్ రోడ్డులో మానవహారం నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ కార్ ఫ్రీ, బైక్ ఫ్రీ డేస్ లను ఎంచుకొని సైక్లింగ్,నడకను ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలుగా ఎంచుకోవాలని గ్రామస్థులకు సూచించారు.ప్రతీ ఒక్కరూ మొక్కలను నాటి మెరుగైన పచ్చదనం మెరుగైన ఆరోగ్యాన్ని పొందాలని,వాయు కాలుష్యం యొక్క ప్రభావాలు వాటి నివారణ చర్యలపై సర్పంచ్ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ సభ్యులు చోడిశెట్టి వీరభద్రరావు,పంచాయతీ కార్యదర్శి సబ్బెళ్ల ప్రసాద్ రెడ్డి, వి.ఆర్.ఓ.నరహరశెట్టిసత్తిబాబు,గ్రామస్థులు,గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు,డ్వాక్రా మహిళలు, సచివాలయం, ఎం.జి.ఎన్.ఆర్.జి.ఎస్, రెవిన్యూ,ఆరోగ్య సిబ్బంది,హసన్ బాద ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సీఆర్ జెడ్ అనుమతులు లేకుండా మెరైన్ అవుట్ పాల్ టెండర్లు ఎలా వేస్తారు :టెండర్లు వెంటనే రద్దు చేయాలి



నక్కపల్లి, అక్టోబర్ 18(శ్రీ చక్ర): అనకాపల్లి జిల్లా, నక్కపల్లి మండలం, రాజయ్య పేట ప్రాంతంలో బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు చేయవద్దని గత 36 రోజులు గా నక్కపల్లి మండలం,రాజయ్య పేట మత్స్యకారులు ఆందోళన చేస్తున్నారు , బల్క్ డ్రగ్స్ పార్క్ పనులు ఆపించాలని రాష్ట్ర హోం మంత్రిని, అనకాపల్లి జిల్లా కలెక్టర్ ని కోరగా పనులు ఆపిస్తామని ఒక వైపు చెపుతూనే, రెండో వైపు బల్క్ డ్రగ్స్ పార్క్ లో ఏర్పాటు చేసే కంపెనీలలో ఒకరోజు లో వాడే 52 లక్షల 70 వేల లీటర్లు వ్యర్థ జలాలను (5.27 మిలియన్ డాలర్లు వ్యర్థ రసాయన జలాలను, మెరైన్ అవుట్ పాల్ )సముద్రంలోకి వదలడానికి అక్టోబర్ 27 వతేదీలోపుగా ఈ టెండర్ నెంబర్ 58703080 తో 16.81 కోట్లు రూపాయలు విలువ చేసే ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (ఏపీ ఐ ఐ సీ )టెండర్లు పిలవడానికి నోటిఫికేషన్ జారీ చేయడం ఎంత వరకు సమంజసం వెంటనే ఈ టెండర్లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.సీ ఆర్ జెడ్, కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ అనుమతులు లేకుండా ఏవిధంగా టెండర్లు పిలుస్తారు.గత ముప్పై ఆరు రోజులు గా మత్స్యకారులు వేట లేకుండా, పనులు కు వెళ్ళకుండా ఆందోళన చేస్తున్న మత్స్యకారుల యొక్క మనోభావాలు, అభిప్రాయాలు ఏ మాత్రం పరిగణనలోకి తీసుకోకుండా ఈ విధంగా టెండర్లు పిలవడం అత్యంత మోసపూరితం, మత్స్యకారులను మోసగించడమే అవుతుంది వెంటనే మెరైన్ అవుట్ పాల్ టెండర్లు నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. మత్స్యకారుల చేస్తున్న పోరాటం పర్యావరణాన్ని , ప్రజలు ప్రాణాలు, మత్స్యకారులు ఉపాధి ని కాపాడేందుకు జరుగుతున్న పోరాటం,ఈ పోరాటాన్ని, దాని లోతు పాతులును అధికారులు గుర్తించాలని కోరుతున్నాము .మత్స్యకారులు బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు చేయవద్దని ఇంత పట్టుదలగా పోరాడుతున్నారు అంటే ఇప్పటికే మేము కోల్పోయిన ఉపాధి, వ్యాధుల బారినపడి మరణించిన కుటుంబ సభ్యులను పోగొట్టుకున్న వేదననుండి పుట్టి కొచ్చిన పోరాటం, తల్లి దండ్రులను కోల్పోయిన పిల్లలు, పిల్లలు ను కోల్పోయిన తల్లి దండ్రులు మమ్మల్ని ఆదుకునేదెవరు, మేము ఎలా బ్రతకాలి అని మా రోదనలు నుండి పుట్టికుచ్చిన పోరాటం, వెంటనే ప్రభుత్వం స్పందించి మత్స్యకారులు యొక్క భవిష్యత్తు ను దృష్టిలో పెట్టుకుని బల్క్ డ్రగ్స్ పార్క్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాము, బల్క్ డ్రగ్స్ పార్క్ రద్దు చేసే వరకు పోరాటం ఆగదని తెలియజేస్తున్నాము.ఈ వినతి పత్రం శనివారం విశాఖపట్నం లో కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు రాష్ట్ర డైరెక్టర్ సందీప్ పంచకర్ల, కాలుష్య నియంత్రణ మండలి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామారావు నాయుడు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ముకుంద రావు, బల్క్ డ్రగ్స్ పోరాట కమిటీ నాయకులు ఎం.అప్పలరాజు, ఎం.రాజేష్, ఎం.మహేష్ బాబు,మాధవ, సోమేష్,కాశీ తదితరులు పాల్గొన్నారు

## బల్క్ డ్రగ్స్ పార్క్ రద్దు చేయాలి,మత్స్యకారులు చేస్తున్న పోరాటానికి మద్దతు ఇవ్వాలి

**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనువాసరావుకి వినతపత్రం అందచేత**

నక్కపల్లి, అక్టోబర్ 18(శ్రీ చక్ర ):బల్క్ డ్రగ్స్ పార్క్ రద్దు చేయాలని మత్స్యకారులు చేస్తున్న పోరాటానికి మద్దతు ఇవ్వాలని శనివారం విశాఖపట్నం వచ్చిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనువాసరావు కి రాజయ్య పేట బల్క్ డ్రగ్స్ పార్క్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు విశాఖపట్నం లో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీనువాసరావు మాట్లాడుతూ మీరు చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.ప్రభుత్వం మత్స్యకారుల ఉద్యమాన్ని పరిగణనలోకి తీసుకుని భేషజాలకు పోకుండా బల్క్ డ్రగ్స్ పార్క్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ కమిటీ సభ్యులు కె.లోకనాథం, జిల్లా కార్యదర్శి జీ.కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు,ఆర్. శంకరరావు జిల్లా కమిటీ సభ్యులు ఎం.రాజేష్, నాయకులు ఎం.మహేష్ బాబు, సోమేష్,మాధవ, వెంకటేష్,కాశీ తదితరులు పాల్గొన్నారు.



# బాలిక విద్యకు కూటమి ప్రభుత్వం ప్రోత్సాహం

**మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి. విద్యతోనే విజ్ఞానం..**
**మహిళలతోనే మంచి సమాజం అంతర్జాతీయ బాలికా దినోత్సవం ముగింపు సభలో మంత్రి సుభాష్ తండ్రి సత్యం.**



రామచంద్రపురం, అక్టోబర్ 18( శ్రీచక్ర)నేటి ఆధునిక ప్రపంచంలో స్త్రీ అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారని, అలాగే బాలికా విద్యకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. రామచంద్రపురంలో డాక్టర్ చెలికాని రామారావు స్మారక భవనంలో ఐసిడిఎస్ సిడిపిఓ వివి వరహాలక్ష్మి అధ్యక్షతన జరిగిన అంతర్జాతీయ బాలిక దినోత్సవం ముగింపు, 8 వ రాష్ట్రీయ పోషణ మాసం ముగింపు సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తొలిత అంతర్జాతీయ బాలిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ..స్త్రీ లేనిదే సృష్టి లేదని, కుటుంబాన్ని చక్కదిద్దడంలో మహిళలు పోషించే పాత్ర వర్ణించలేనిదన్నారు. భూదేవి అంత ఓర్పు, సహనం కలిగిన స్త్రీ మూర్తిలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. బాలికలు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణిస్తుండడం శుభపరిణామం అన్నారు. దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపది ముర్ము, అంతరిక్ష యానం చేసిన సునీత విలియమ్స్ లను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తల్లి/ తండ్రి లేని 125 మంది విద్యార్థులను సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా దత్తత తీసుకొని వారికి ఉద్యోగం వచ్చేవరకు చదివిస్తున్నామన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సహకారంతో అనారోగ్యంతో బాధపడే వారికి కార్పొరేట్ ఆసుపత్రిలో సైతం వైద్యం అందేలా కృషి చేస్తున్నామన్నారు. ఆరోగ్యవు అలవాట్లు, జీవనశైలి అలవరచుకోవడం ద్వారా మంచి ఆరోగ్యం పొందవచ్చునన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, కమిషనర్ రాజు లు మాట్లాడుతూ బాలికలు పోషకాహారం తీసుకుని శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని అన్నారు. విద్యను మించిన ఆయుధం మరొకటి లేదని, ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దాని సాధనకు కృషి చేయాలని సూచించారు. ఏఎంసీ చైర్మన్ అక్కల రిష్వంతరాయ్ మాట్లాడుతూ మహిళలు నింగి నుంచి నేల వరకు దేశాన్ని పాలించే స్థాయికి ఎదగడం ఆనందకరమన్నారు. అనంతరం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని ప్రతిజ్ఞ చేయించారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలైన 10 మంది మహిళలకు ఆ ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం చేతుల మీదుగా ఘనంగా శ్రీమంతం చేశారు. చీరలు, గాజులు,పళ్ళు అందించి నిండు మనసుతో దీవించారు. అనంతరం బాల్య వివాహాలు నిషేధం తదితర అంశాలపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలైన వారికి ముఖ్యఅతిథి వాసంశెట్టి సత్యం, చైర్ పర్సన్ శ్రీదేవి, కమిషనర్ రాజు, సిడిపిఓ వరాహ లక్ష్మి తదితరుల చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవెల్లి శివ, మేడిశెట్టి సూర్యనారాయణ, చందమామ వాసు,కంచుమర్తి , స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజయ్యపేట గ్రామ ప్రజలు ప్రభుత్వానికి సమయం ఇవ్వాలి:రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ డైరెక్టర్




బోడపాటినక్కపల్లి, అక్టోబర్ 18(శ్రీ చక్ర ):రాజయ్యపేట మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, స్థానిక ఏమ్మెల్యే మరియు హోంమంత్రి వంగలపూడి అనిత సంపూర్ణ ప్రణాళిక తో శ్రీకారం చుట్టారు. రాజయ్యపేట గ్రామ ప్రజలు ప్రభుత్వానికి సమయం ఇవ్వాలి అని కోరిన జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్. ఉప్పాడలో మత్స్యకారుల సమస్యలను పరిష్కరించడానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 100 రోజుల సమయం అడిగిన సంగతి అందరికీ తెలిసిందే. కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు, డీసీఎం పవ న్ కళ్యాణ్ , హోం మంత్రి వంగలపూడి అనితమ్మ రాజయ్యపేట మత్స్యకారుల అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటున్నారని శివదత్ తెలిపారు. నక్కపల్లి బల్క్ డ్రగ్స్ కు వ్యతిరేకంగా రాజయ్యపేట మత్స్యకారులు పోరాటం చేస్తున్నారని, వారి న్యాయమైన పోరాటా నికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. మత్స్యకారుల పోరాటాన్ని వైసిపి రాజకీయం చేయాలని చూడటం తగదని శివదత్ హితవు పలికారు. రాజయ్యపేట మత్స్యకారులను తాము కోరేది ... 15 ఏళ్ళు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటుందని డీసీఎం పవన్ కళ్యాణ్ చెప్పారన్నారు. హోంమంత్రి, పాయకరావుపేట ఎమ్మె ల్యే అనిత వచ్చే 15 ఏళ్లలో పాయకరావుపేట అభివృద్ధికి విశేష సేవలు అందించేందుకు కట్టుబడి వున్నారని అన్నారు. మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వాలని రాజయ్యపేట మత్స్యకారులకు శివదత్ విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ అనకాపల్లి జిల్లా కార్యదర్శి ఆకేటి గోవిందరావు, సంయుక్త కార్యదర్శి కురందాసు అప్పలరాజు, రాజయ్యపేట జనసేన పార్టీ నాయకులు మరియు జిల్లా ప్రోగ్రామ్ కోఆర్డినేషన్ సభ్యులు పిక్కి స్వామి, ఉపమాక పంచాయతీ జనసేన ప్రెసిడెంట్ పాము గణేష్, యలమంచిలి చంద్రరావు, బత్తిన శ్రీనివాస్, బత్తిన గోవింద్, మేరుగ మహేష్, బొంది మహేష్, ఆర్జిలి శ్రీను, రాజు బంగారి, ఓమ్మి మురళీకృష్ణ, సుంకర సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఆ గ్రామానికి వెళ్లాలంటే పర్మిషన్ ఉండాల్సిందే: నర్సీపట్నం డి ఎస్పీ



నక్కపల్లి, అక్టోబర్ 18(శ్రీ చక్ర ):నక్కపల్లి మండలం రాజయ్యపేట మత్స్యకార గ్రామానికిబయట వ్యక్తులు ఎవరైనా వస్తే పోలీస్ శాఖ పర్మిషన్ ఉండాల్సిందేనని నర్సీపట్నం డిఎస్పీ పి.శ్రీనివాసరావు చెప్పారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. బల్క్ డ్రగ్ పార్క్ ఉద్యమం నేపథ్యంలో సెక్షన్ 30 యాక్టు అమలులో ఉందన్నారు. అందుచేత బయట వ్యక్తులు వెళ్లాలనుకుంటే ముందుగా సంప్రదిస్తే పరిశీలించి అనుమతులు ఇస్తామని చెప్పారు.

# గాలి కలుషితం కాకుండా చూడాలి



కోటవురట్ల, అక్టోబర్ 18(శ్రీ చక్ర ):గాలి కలుషితం కాకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కోటవురట్ల ఎంపీడీవో చంద్రశేఖర్ సూచించారు. శనివారం కోట్లవురట్లలో స్వర్ణాంధ్ర–స్వచ్ఛంధ్రా అవగాహన ర్యాలీ నిర్వహించారు. వాయు కాలుష్యాన్ని అరికట్టేందుకు బస్సుల్లో ప్రయాణం చేయాలన్నారు. ద్విచక్ర వాహనాలు వదిలిపెట్టి సైకిళ్లపై వెళ్లాలన్నారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.



# రామచంద్రపురం డివిజన్లో 78 తాత్కాలిక లైసెన్స్ లు మంజూరు:ఆర్డీవో దేవరకొండ అఖిల





రామచంద్రపురం, అక్టోబర్ 18( శ్రీచక్ర)ఈనెల 20 వ తేది దీపావళి పండుగ పురస్కరించుకుని రామచంద్రపురం డివిజన్ పరిధిలో మందుగుండు సామగ్రిని విక్రయించేందుకు 78 దుకాణాలకు లైసెన్స్ లు మంజూరు చేసినట్లు రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల పేర్కొన్నారు.ఈమేరకు శనివారం ఈవిషయాన్ని ఒక ప్రకటనలో తెలిపారు.మండలం వారిగా తాత్కాలికంగా 19, 20 తేదిల్లో రెండు రోజుల పాటు దీపావళి మందుగుండు సామానులు అమ్మకం నిమిత్తం ఇప్పటివరకు లైసెన్సు లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. మండపేట టౌన్ 25,మండపేట రూరల్ 07,రామచంద్రపురం టౌన్ 19,రామచంద్రపురం రూరల్ 14,కపిలేశ్వరపురం 7,కె.గంగవరం 6, వెరసి రామచంద్రపురం డివిజన్ పరిధిలో ఇప్పటివరకు మొత్తం 78 తాత్కాలిక మందుగుండు అమ్మకం దుకాణములకు లైసెన్సు లు మంజూరు చేసారు.నిర్ణయించిన ప్రదేశముల యందు లైసెన్స్ నిబంధనల ప్రకారం ఉండవలసిన ఫైర్ ఎక్స్టింగ్యూషర్, వాటర్ టాంక్, ఇసుక బక్కెట్లు మొదలగు పరికరాలు ఏర్పాటు చేసుకొనవలని సూసించారు, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిభంధనల ప్రకారం ముంధస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు.18 సం.లు వయసు లోపువారిని పని నిమిత్తం నియమించకూడదని పేర్కొన్నారు.19.వ తేదీన ఉదయం 9.00 గం.ల నుండి రాత్రి 9.00 గం.ల వరకు, 20.వ తేదీన ఉదయం 6.00 గం.ల నుండి రాత్రి 6.00 గం.ల వరకు మాత్రమే అమ్మకాలు జరపాలని ఆర్డీవో అఖిల తాత్కాలికంగా లైసెన్స్ పోందిన వారికి సూచించారు.కాజులూరు మండలంలో 13కాకినాడ జిల్లా కాజులూరు మండల పరిధిలో మొత్తం 13 తాత్కాలిక లైసెన్స్ లు ఇవ్వడం జరిగిందని తహసిల్దార్ రాగూర్ తెలిపారు.మండలకేంద్రమైన కాజులూరులో 4, గొల్లపాలెంలో 5,జగన్నాధగిరిలో ఒకటి, శీల గ్రామంలో ఒకటి,దుగ్గుదుర్రు ఒకటి, కుయ్యేరులో ఒకటి మొత్తం 13 షాపులకు అనుమతులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.వీరంతా నిబంధనలు మేరకు అమ్మకాలు జరపాలని పేర్కొన్నారు.

# పాయకరావుపేట నియోజకవర్గంలో హోం మంత్రి అనిత పర్యటన

ఘన స్వాగతం పలికిన పేట నియోజకవర్గ ప్రజలుపలు రోడ్లుకు శంకుస్థాపనలు చేసిన మంత్రిత్వరలో పాయకరావుపేటలో అన్నా క్యాంటీన్ ప్రారంభిస్తాంఅభివృద్ధి
-సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యంవైసీపీ ప్రభుత్వంలో గ్రామాల్లో రోడ్లు కూడా వేయలేదు..హోం మంత్రి అనిత





పాయకరావుపేట, అక్టోబర్ 18(శ్రీ చక్ర):అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గంలో హోం మంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. పేట నియోజకవర్గ ప్రజలు మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు అడుగడుగున హారతులతో స్వాగతం చెప్పారు. రాజగోపాలపురం గ్రామంలో దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. పాయకరావుపేట మండలం రాజగోపాలపురం నుండి కందిపూడి రహదారి (నాబార్డు ?60 లక్షల నిధులతో), పెంటకోట నుండి పాయకరావుపేట రహదారి (నాబార్డు ?1 కోటి నిధులతో),ఎన్ హెచ్ -16 నుండి గుంటపల్లి వయా ఒండిమెట్ట రహదారి (నాబార్డు ?85 లక్షల నిధులతో),కోటఊరట్ల మండలం లింగాపురం నుండి నీలిగుంట రహదారి (నాబార్డు 145.00 లక్షల నిధులతో),అలాగే ఎండపల్లి నుండి వేములపూడి వయా అన్నవరం రహదారి (నాబార్డు 135.00 లక్షల నిధులతో)శంకుస్థాపనలు చేశారు. వెంకటనగరం గ్రామానికి చెందిన హేమన్ రాజు ఇటీవల రైలు ప్రమాదంలో మరణించగా, ఆయన కుటుంబాన్ని మంత్రి పరామర్శించారు. హేమన్ రాజు మృతి పట్ల మంత్రి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అనంతరం గుంటపల్లి గ్రామంలో అంభేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.గుంటపల్లి గ్రామంలో రైతు సేవా కేంద్రాన్ని (ఉపాధి హామీ పథకం ద్వారా ?21.80 లక్షల నిధులతో),గ్రామ సచివాలయ భవనాన్ని (?25 లక్షల నిధులతో) ప్రారంభించారు.ఈ సందర్భంగా హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, పాయకరావుపేట నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. పాయకరావుపేట పట్టణంలోఅన్నా క్యాంటీన్ను త్వరలో ప్రారంభించనున్నామని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యమని చెప్పారు. వైసీపీ పాలనలో గ్రామాల్లో రోడ్లుకూడా వేయలేదన్నారు. ఎన్డియే ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తున్నాం అని పేర్కొన్నారు.

# ప్రజలపై ఆర్ధిక భారాన్ని తగ్గించడానికి జీఎస్టీ 2.౦ తహసిల్దార్ శ్రీ చరణ్

అద్దంకి అక్టోబర్ 16( పేద ప్రజలకు ఆర్థిక భారాన్ని తగ్గించడానికి జీఎస్టీ 2.0 సంస్కరణలను ప్రభుత్వం అమలు చేస్తుందని అద్దంకి మండల తహసిల్దార్ శ్రీ చరణ్ అన్నారు గురువారం రవాణా శాఖ ఆధ్వర్యంలో కలవకూరు రోడ్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు జీఎస్టీ పై అవగాహన ఆటో ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీని తహ సిల్దార్ శ్రీ చరణ్ వాణిజ్య పన్నుల శాఖ అధికారి పి మల్లికార్జున రావు రవాణా శాఖ అధికారి



కిషోర్ బాబు జండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా వాణిజ్య పన్నుల శాఖ జిల్లా అధికారి మల్లికార్జునరావు మాట్లాడుతూ ప్రజలు వినియోగించి ఎలక్ట్రికల్ వస్తువులు మందులపై జిఎస్టి భారం ప్రజలకు తగ్గిందన్నారు ప్రభుత్వం జీఎస్టీ పై ఇచ్చిన అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు సామాన్య ప్రజలు బీమా చేసుకోవడానికి జీఎస్టీ 18 నుండి 0% కి ప్రభుత్వం తగ్గించిందన్నారు దీర్ఘకాలిక వ్యాధులు మందులకు సంబంధించి 12 నుండి ఐదు శాతం తగ్గించడం జరిగిందని చెప్పారు జివిస్టి 2.0 గురించి సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 19 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు ప్రభుత్వ కార్యాలయాలు రైతుసేవ కేంద్రాలు అంగన్ వాడీలు విద్యాసంస్థలు ఇలా ప్రతి చోట జీఎస్టీ పై అవగాహన కల్పిస్తున్నాము జివిస్టి లో తగ్గిన రేట్లు ఆదాయాన్ని విద్య కోసం డిపాజిట్లు కోసం ప్రజలు వినియోగిస్తే కుటుంబాల సంతోషంగా ఉంటాయని అన్నారు ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారి పి కిషోర్ బాబు శ్రీ ప్రసన్నాంజనేయ దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు బత్తుల చందు మన్నెం త్రిమూర్తులు ఆటో యూనియన్ నాయకులు చక్రవర్తి ఆటో కార్మికులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# హమంత్ పుట్టినరోజు సందర్భంగా అనాధలుకు 200మందికి అన్నదానం



కోటవురట్ల, అక్టోబర్ 18(శ్రీ చక్ర ):అనకాపల్లి జిల్లా,కోటవురట్ల మండలం, రామచంద్రపురం గ్రామ జనసేన గ్రామ పార్టీ అధ్యక్షుడు అవురుపల్లి అప్పలనాయుడు, సంధ్య దంపతుల కనిష్ట కుమారుడు హేమంత్ పుట్టినరోజు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శనివారం తాతయ్యలు అప్పారావు, కొండ, రాజబాబు, బండియా, చంటి పెదనాన్న, నాయుడు, సుబ్బలక్ష్మి,పెదనాన్న, సన్యాసిరావు, లావణ్య బాబాయిలు, భాగ్యరాజా,ఆదినారాయణ,పిన్ని, సత్య, వెంకటలక్ష్మి, మడగల వరాలమ్మ శుభాకాంక్షలు తెలిపారు. మరియు శ్రీకాకుళం జిల్లాలో పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ జనసేన నాయకులు,వినోద్,చక్రి, సూర్య, భాగ్య, రాజు, చక్రి, కోటి, సోమేశ్వరరావు, జానకిరామ్ మరియు పంచాయతీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ ఆంధ్ర,- స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిడిఓ.




రాయవరం, అక్టోబర్ 18(శ్రీ చక్ర ):మండలం లోని అన్ని గ్రామ పంచాయతీలలో స్వర్ణ ఆంధ్ర – స్వఛ్ఛ ఆంధ్రా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపిడిఓ పి. మీనా కుమారి రామయ్యపట్నం లో మొక్కలు నాటి అందరూ పచ్చధనాన్ని మెరుగు పరచాలని పిలుపు ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ కార్యక్రమంలో అందరూ భాగ స్వామ్యం పొందాలని పేర్కొన్నారు.పెట్టుగొల్లపల్లి గ్రామ పంచాయతీ లో సర్పంచ్ అల్లు ప్రశాంతి.. గ్రామ ప్రజలతో కలిసి డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయణ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. స్వచ్ఛ మైన గాలి పొందాలంటే పర్యావరణాన్ని పరిరక్షించి అందరూ సహకరించాలని డిప్యూటీ ఎంపిడిఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పంచాయతీ కార్యదర్శిలు సురేష్ కుమార్.. సంతోషీ.. గ్రామ నాయకులు అల్లు నరసింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా అభయ ఆంజనేయ స్వామి 21 వారోత్సవాలు ఎమ్మెల్యే సుదరపు విజయ్ కుమార్ ప్రత్యేక పూజులు

అచ్చుతాపురం, అక్టోబర్ 18(శ్రీ చక్ర):అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం అచ్చుతాపురం మండలం కొండకర్ల గ్రామంలో అభయ ఆంజనేయ స్వామి 21.వారోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు దుశ్శలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గ్రామ ప్రజలు యువకులు జనసేన టిడిపి బిజెపి నాయకులు తదిరులు పాల్గొన్నారు..



# అక్రమంగా మందుగుండు సామానులు నిల్వ చేసిన వ్యక్తి పైన కేసు నమోదు

## -8410రూ విలువ గల మందు గుండు స్వాధీనం



యలమంచిలి, అక్టోబర్ 18(శ్రీ చక్ర ):అనకాపల్లి జిల్లా ఎలమంచిలిమండలం లో శనివారం యలమంచిలి శతకంపట్టు దగ్గర, కడిమిశెట్టి రమేశ్ బుక్ స్టోర్ గోదాములో కొన్ని ఫైర్ క్రాకెర్స్ అక్రమంగా నిల్వ ఉంచారని సమాచారం మేరకు రైడ్ చేసి 8410/ – రూపాయలు విలువగల ఫైర్ క్రాకెర్స్ పట్టుకొని కడిమిశెట్టి రమేష (45) కొక్కిరపల్లి గ్రామం , యలమంచిలి మున్సిపాలిటీ, అనకాపల్లి జిల్లా అను వ్యక్తి పై కేసు నమోదు చెయ్యడమైనదని యలమంచిలి టౌన్ ఎస్సై సావిత్రి చెప్పారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అనుమతులు లేకుండా అక్రమ మందుగుండు నిల్వ చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బాణాసంచా విక్రయ కేంద్రాల భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ పరిశీలన





అనకాపల్లి, అక్టోబర్ 18(శ్రీ చక్ర):జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ శనివారం అనకాపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ మైదానంలో ఏర్పాటు చేసిన బాణాసంచా విక్రయ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ జోనల్ కమిషనర్ శ్రీ చక్రవర్తి,అగ్నిమాపక శాఖ మరియు ఇతర సంబంధిత శాఖాధికారులతో కలిసి మొత్తం 44 షాపుల వద్ద భద్రతా ఏర్పాట్లు, అగ్ని నియంత్రణ పరికరాల లభ్యత వంటి అంశాలను సమీక్షించారు.ఎస్పీ మాట్లాడుతూ ? బాణాసంచా విక్రయాలు పూర్తిగా ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా జరగాలని, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని విక్రేతలకు సూచించారు. ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణలో ఎటువంటి నిర్లక్ష్యం జరగకూడదని కూడా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకట్ నారాయణ, అనకాపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, ఎస్సై సంతోష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తైక్వాండోలో క్రీడాకారులు రాణించాలి : రాష్ట్ర మంత్రి టీజీ భరత్

కర్నూలు స్పోర్ట్స్, అక్టోబర్ 18 (శ్రీచక్ర) : ప్రతి ఒక్కరూ క్రీడల్లో రాణించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. నగరంలోని ఏ.క్యాంపు సమీపంలోని శిక్షణ కేంద్రంలో తైక్వాండో కోచ్ జి.షబ్బీర్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన క్రీడాకారులకు మంత్రి టీజీ భరత్ బెల్ట్స్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులను ఆయన అభినందించి మాట్లాడారు. పెద్ద పెద్ద నగరాల్లో వేలు, లక్షల్లో కోచింగ్ కోసం డబ్బులు తీసుకుంటారన్నారు. మనకు తక్కువ ఖర్చుకే ఇలాంటి క్రీడల్లో శిక్షణ లభిస్తుందన్నారు. ఇందుకోసం ప్రతి ఒక్క తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. క్రీడాకారులు కూడా బెల్ట్స్ సాధించామని అంతటితో ఆగిపోకుండా మరింత కష్టపడాలన్నారు. క్రీడల్లో రాణించడం ద్వారా ప్రభుత్వ ఉద్యోగాల కోటాలో కూడా అవకాశాలు దక్కుతాయన్నారు. ప్రతి ఒక్కరికీ జీవితంలో వ్యాయామం ఎంతో అవసరమన్నారు. పుస్తకాలతోనే కుస్తీ పట్టకుండా వ్యాయామం చేయడం అలవాటు చేసుకోవాలని మంత్రి టీజీ భరత్ చెప్పారు. ఇక ఇటీవలె ప్రధాని నరేంద్ర మోదీ కర్నూలు పర్యటనకు వచ్చి కర్నూలు పేరును దేశ, ప్రపంచ వ్యాప్తంగా తెలిసేలా చేశారన్నారు. రానున్న రోజుల్లో కర్నూలుకు భారీగా పరిశ్రమలు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. యువతకు ఇక్కడే ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ షబ్బీర్, కార్పొరేటర్ కైప పద్మలతా రెడ్డి, నాయకులు చంద్రమోహన్, వినోద్ చౌదరి, శేఖర్, ప్రమోద్, రామకృష్ణ, అనిల్, మల్లికార్జున గౌడ్, వెంకటేష్, నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, కార్డియాలజిస్టు ఇందుప్రకాశ్, స్కూల్ గేమ్స్ సెక్రెటరీ కృష్ణ, సీపీఐ నాయకులు రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




# అనుమతి లేకుండా బాణసంచా తయారీ, నిల్వ, విక్రయాలపై కఠిన చర్యలు

**జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా, ఐపీఎస్**
**అగ్నిప్రమాదాల నివారణకు షాపు యజమానులు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలి**
**జిల్లా ఎస్పీ పిల్లలు బాణసంచా కాల్చేటప్పుడు తల్లిదండ్రుల పర్యవేక్షణ అవసరం**
**జిల్లా ఎస్పీ దీపావళిని సురక్షితంగా, ఆనందంగా జరుపుకోండి జిల్లా ఎస్పీ విజ్ఞప్తి**



అనకాపల్లి, అక్టోబర్ 18(శ్రీ చక్ర):దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని బాణసంచాను అనుమతి లేకుండా తయారు చేయడం, నిల్వ ఉంచడం లేదా విక్రయించడం చట్టపరంగా నేరం అని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అగ్నిప్రమాదాల నివారణ కోసం స్పష్టమైన నిబంధనలు నిర్దేశించిందని, ప్రజల భద్రత కోసం అందరూ వాటిని కచ్చితంగా పాటించాలని సూచించారు.లైసెన్స్ ఉన్న దుకాణదారులు మాత్రమే బాణసంచా విక్రయాలు చేయాలి.లైసెన్స్ లేని వారు విక్రయిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.బాణసంచా విక్రయం/తయారీకి అనుమతి ఉన్న షాపులు అగ్నిప్రమాదాలు జరగకుండా అవసరమైన భద్రతా ప్రమాణాలు పాటించాలి.తాత్కాలిక లైసెన్స్ కలిగిన వారు బహిరంగ ప్రదేశాల్లో నిర్ణీత కొలతల ప్రకారం ప్రత్యేక షెడ్లు ఏర్పాటు చేసుకోవాలి.ప్రతి విక్రయదారుడు తమ షాపులో నీరు, ఇసుక, అగ్నిమాపక పరికరాలు వంటి సాధనాలు సిద్ధంగా ఉంచుకోవాలి.మైనర్లను బాణసంచా తయారీ లేదా విక్రయ పనుల్లో పెట్టకూడదు.లైసెన్స్ కలిగి ఉన్నవారు లైసెన్స్ లేని వారికి బాణసంచా విక్రయిస్తే, దాంతో సంభవించే ప్రమాదాలపై పూర్తి బాధ్యత వారిదే అవుతుంది.బాణసంచా విక్రయ కేంద్రాలు జనావాసాలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు వంటి ప్రదేశాలకు దూరంగా ఉండాలి.దీపావళి సందర్భంగా అనుమతి లేకుండా బాణసంచా నిల్వ చేయడం, విక్రయించడం, తయారుచేయడం లేదా వినియోగించడం చేసిన వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ప్రేలుడు పదార్థాల చట్టం మరియు బి.ఎన్.ఎస్ చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు.గతంలో కొన్ని ప్రాంతాల్లో జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని, పోలీసు సిబ్బందిని అప్రమత్తం చేసి, తనిఖీలు ముమ్మరం చేశామని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండి నియమ నిబంధనలు పాటించాలని ఎస్పీ సూచించారు."దీపావళి పండుగను అందరూ ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలి. సాధ్యమైనంతవరకు కాలుష్యరహిత టపాసులనే వినియోగించాలి. పిల్లలు బాణసంచా కాల్చేటప్పుడు పెద్దల పర్యవేక్షణ తప్పనిసరి" అని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ పేర్కొన్నారు.అలాగే ఏవైనా అవాంఛనీయ సంఘటనలు లేదా అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు వెంటనే ఫైర్ స్టేషన్‌కు 101, పోలీస్ డయల్ 100/112 లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా బాణసంచా అక్రమ నిల్వలు లేదా విక్రయాల సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ భరోసా ఇచ్చారు.

# జిల్లా ప్రగతికి ఐక్యతతో పోరాడుదాం


**గుండ్రేవుల ప్రాజెక్టు సాధించి తీరుతాం**
**వచ్చే నెల మూడో వారంలో జలదీక్ష**
**పార్టీలు, ప్రజా సంఘాలు కలిసి రావాలి**
**కేపియస్ అధినేత ఎం.శ్రీహర్ష పిలుపు**





కర్నూలు, అక్టోబర్ 18 (శ్రీచక్ర): గొప్ప చరిత్ర ఉన్నప్పటికీ వెనుకబడుతున్న జిల్లా ఉనికి కోసం, దశాబ్దాల సమస్యల పరిష్కారం కోసం ఐక్యమత్యంతో పోరాడుదామని కర్నూలు ప్రగతి సమితి (కేపియస్) వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం. శ్రీహర్ష పిలుపునిచ్చారు. శనివారం బిర్లా కాంపౌండ్‌లోని కేపియస్ కార్యాలయంలో 'కర్నూలుకు తాగునీరు ? రైతులకు సాగునీరు' నినాదంతో గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణ ఆవశ్యకతపై శ్రీహర్ష అధ్యక్షతన 'రౌండ్ టేబుల్ సమావేశం' నిర్వహించారు. సభ ప్రారంభంలో, గుండ్రేవుల ప్రాజెక్టు డిపిఆర్ సిద్ధం చేసి ముఖ్యమంత్రులతో చర్చించిన రిటైర్డ్ సీనియర్ ఇంజనీరింగ్ అధికారి సుబ్బారాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మేధావులు, విద్యార్థి ఉద్యమ నేతలు, ప్రజా సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణ అవసరంపై వివరణాత్మక చర్చలు జరిపారు.జిల్లా నుంచి జాతీయ స్థాయిలో పదవులు పొందిన హేమా హేమీలు ఉన్నప్పటికీ, ఎన్నో కీలక సమస్యలను దశాబ్దాలుగా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాల తరబడి పోరాటాలు చేసినప్పటికీ గణనీయమైన ఫలితాలు రాకపోవడంతో పోరాట యోధుల సంఖ్య తగ్గిపోతోందని ఆవేదన వ్యక్తంచేశారు. ఇలాంటి సందర్భంలో యువతే ముందుకు రావడం హర్షించదగ్గ విషయమని, సాఫ్ట్వేర్, రియల్ ఎస్టేట్ రంగాల్లో ఎదుగుతున్న శ్రీహర్ష లాంటి వ్యక్తులు పోరాటానికి ముందుకు రావడం శుభపరిణామంగా ఉందని మేధావులు పేర్కొన్నారు. కేపియస్ చేసే పోరాటాలకు పూర్తి స్థాయి మద్దతు ఉంటుందని సమావేశానికి హాజరైనవారు ప్రకటించారు. సమావేశం ముగిసిన తర్వాత, అందరూ చేతులు పైకెత్తి ఐక్యతను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీహర్ష మాట్లాడుతూ పుట్టిన నేలకు రుణం తీర్చుకోవాలని, జరుగుతున్న అన్యాయాలపై పోరాడేందుకే కేపియస్ స్థాపించామన్నారు. గత ఐదేళ్లుగా మా వంతుగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టామని, జిల్లా అన్ని రంగాల్లో ముందుండటమే మా అంతిమ లక్ష్యమన్నారు. దశాబ్దాల సమస్యలను పరిష్కరించడానికి మేము ముందుండి పోరాడుతామని, పార్టీలకతీతంగా నాయకులు, ప్రజాసంఘాలు, విద్యార్థి ఉద్యమ నేతలు, మేధావులు మద్దతు ఇస్తే మా పోరాటానికి బలం చేకూరుతుందని తెలిపారు. జిల్లా ప్రజల చిరకాల వాంఛ అయిన గుండ్రేవులను సాధించేంతవరకు పోరాడుతామని, ప్రతి ఒక్కరూ మాకు తోడుగా రావాలని కోరారు. గుండ్రేవుల ప్రాజెక్టు ద్వారా కర్నూలు నగర ప్రజలకు శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారం లభిస్తుందని, జిల్లాలోని రైతులకు పుష్కలంగా సాగునీరు అందుతుందని, తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు కూడా ఈ ప్రాజెక్టు ద్వారా ప్రయోజనం లభిస్తుందన్నారు. కాబట్టి ఈ ప్రాజెక్టు ఆవశ్యకతను జిల్లాలోని రాజకీయ పార్టీల నాయకులు తమ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాలని శ్రీహర్ష సూచించారు. కార్యక్రమంలో మేధావులు చెన్నయ్య, మన్సూర్, నౌషాద్, విద్యావేత్త జి.పుల్లయ్య, రైతు సంఘం నాయకులు రామకృష్ణారెడ్డి, శేషన్న రెడ్డి, బిజెపి యువజన విభాగం అధ్యక్షుడు సునీల్ రెడ్డి, విద్యార్థి సంఘాల నాయకులు రవి, లోకసత్తా పార్టీ డేవిడ్, విశ్వహిందూ పరిషత్ నాయకులు, ప్రతాప్ రెడ్డి, ఇతర నాయకులు హరినాథ్ రెడ్డి, పుల్లారెడ్డి, రాష్ట్ర సర్పంచ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆదోని ఇన్చార్జి సబ్ కలెక్టర్ గా టి.అజయ్ కుమార్ బాధ్యతలు స్వీకరణ,




ఎమ్మిగనూరు, అక్టోబర్, 18 (శ్రీ చక్ర): –కర్నూలు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు హంద్రీనీవా సుజల స్రవంతి (ఊఔూ) యూనిట్–ఎం లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న తోట అజయ్ కుమార్ ను ఆదోని ఇన్‌చార్జ్ సబ్ కలెక్టర్‌గా సబ్ కలెక్టర్ కార్యాలయం లో శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు పలువురు రెవెన్యూ అధికారులు పుష్పగుచ్ఛాలు ఇచ్చి స్వాగతం పలికారు.

## ఎమ్మిగనూరులో లెదర్ సోసైటిని అస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే బీవీ,



ఎమ్మిగనూర్, అక్టోబర్, 18 (శ్రీ చక్ర):–ఎమ్మిగనూరు పట్టణంలోని పద్మశ్రీ మాచాని సోమప్ప స్థాపించిన లెదర్ సోసైటీలో దొంగచాటున జరుగుతున్న అక్రమాలను వెలికి తీసేందుకు ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్రమాలు జరుగుతున్నాయి అన్న సమాచారం తెలుసుకొని ఎమ్మెల్యే బివి. ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. అక్కడ నిలువ ఉన్న లెదర్ స్టాక్ ను కూడా పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి లెదర్ సొసైటీలో జరుగుతున్న పలు అక్రమాలపై విచారణ చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లెదర్ సొసైటీ కి బయట తాళం వేసి లోపల జరుగుతున్న పనులను చూసి, వారి తీరును చూసి మండిపడ్డారు. లెదర్ సొసైటీలో జరుగుతున్న పలు అక్రమాలపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి షేర్ హోల్డర్లకు,దళితులకు సముచిత న్యాయం చేస్తానని వారికి హామీ ఇచ్చారు.




## బాపట్ల జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్**

బాపట్ల అక్టోబర్ 16 బాపట్ల జిల్లాలో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయడానికి సమగ్ర చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. గురువారం బాపట్ల సూర్యలంక బీచ్‌లో సూపర్ జీఎస్టీ ? సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన శాండ్ ఆర్ట్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ శాండ్ ఆర్ట్ ఈ నెల 19వ తేదీ వరకు బీచ్‌లో ప్రదర్శనకు ఉంచనున్నట్లు తెలిపారు. పర్యాటకులు ఈ ప్రదర్శనను తప్పక వీక్షించాలని ఆయన సూచించారు. జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి ప్రభుత్వం రూ. 97.52 కోట్ల నిధులను మంజూరు చేసిందని తెలిపారు. సూర్యలంక బీచ్‌లో టాయిలెట్లు, స్నానపు షవర్లు, టూరిస్ట్ ఇన్ఫర్మేషన్ సెంటర్, క్లాత్ చేంజ్ రూమ్స్, పార్కింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం భాగంగా వారం రోజుల పాటు "షాప్ ఫెస్టివల్"ను నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇందులో జీఎస్టీ సేవింగ్స్‌తో పాటు వ్యాపారులు అదనపు డిస్కౌంట్లు అందిస్తారని వివరించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఇటీవల రామాపురం బీచ్‌లో జరిగిన ఘటన విచారకరమని పేర్కొన్న కలెక్టర్, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా 15 మంది స్విమ్మర్లను బీచ్ వద్ద నియమించినట్లు తెలిపారు. సముద్ర స్నానానికి వచ్చే వారు మద్యం సేవించి రావద్దని, సముద్రంలో లోతైన ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# నిగనిగలాడే మెరిసే చర్మం కోసం సింపుల్ కె-బ్యూటీ టిప్స్!!



కొరియన్లు తమ సౌందర్యాన్ని ఇనుమడింప చేసుకోవడానికి ప్రత్యేకమైన దృష్టి పెడతారు. కొరియన్లు ఎప్పుడు గ్లాసులా మెరిసే నిగారింపు ఉన్న చర్మం కోసం తెగ తాపత్రయ పడతారు. ఈ క్రమంలో వారు న్యాచురల్ ప్రొడక్ట్స్ తోనే రకరకాల సౌందర్య ఉత్పత్తులను తయారు చేసుకుని వినియోగిస్తారు. ఇక ఈ క్రమంలో కొరియా దేశాలలో మాత్రమే కాకుండా కె బ్యూటీ ఇప్పుడు అమ్మాయిలలో బాగా ట్రెండ్ అవుతుంది.ఈ రోజుల్లో చాలావరకు అమ్మాయిలు కొరియన్ల తరహాలో అందంగా కనిపించాలని తన ముఖం మెరిసిపోవాలని కోరుకుంటారు. ఈ క్రమంలో మనం ఈరోజు కొరియన్ల అందం యొక్క కొన్ని ముఖ్యమైన దినచర్యలను గురించి తెలుసుకుందాం. సహజంగా గ్లో పొందటం కోసం కొరియన్లు బీట్ రూట్ దుంపలను ఉపయోగిస్తారు. బీట్ రూట్ దుంపల రసం ఎలాంటి హాని లేకుండా చర్మం మెరుపును సొంతం చేసుకోవడానికి ఉపయోగపడుతుంది.గులాబీ ఆకులను గ్రైండ్ చేసి రాసుకుంటే ముఖం తేమగా ఉంటుంది. ఇది ముఖానికి గులాబీ రంగుని ఇస్తుంది. ఇక ముఖంపై రోజు వాటర్ ను స్ప్రే చేసుకుంటే కూడా ఇది చర్మాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుతుంది. అంతే కాదు ముఖంపై, బుగ్గల పైన తేనే రాసుకుంటే కూడా ముఖం స్మూత్ గా మెరుస్తూ కనిపిస్తుంది.పచ్చి పాలలో తేనెను కలిపి ముఖానికి రాసుకుంటే ఇది మీ చర్మాన్ని బంగారంలా మెరిసేలా చేస్తుంది. అంతేకాదు పంచదార, కొబ్బరి నూనె, కాఫీ పొడితో కలిపి ముఖానికి పట్టించి కాసేపు అలాగే ఉంచి చల్లని నీళ్లతో ముఖాన్ని కడుక్కుంటే కూడా ముఖం నిగారింపును సొంతం చేసుకుంటుంది.యితే ఈ వ్యాధుల డేంజర్ బెల్స్ కావొచ్చు!కొరియన్లు చర్మాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుకోవడమే వారి బ్యూటీ ఒక సీక్రెట్. పొరబాటున కూడా వారు చర్మాన్ని డీ హైడ్రేట్ కానివ్వరు. అందుకే వారు గ్లాస్ లాంటి మెరుపును సొంతం చేసుకుంటారు. మనం కూడా పైన తెలిపిన సహజ పద్ధతుల ద్వారా చర్మాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుకుంటే మంచిది. అది మన చర్మాన్ని గ్లాసులా తళుక్కున మెరిసేలా చేస్తుంది.

# జుట్టు ఎక్కువగా ఊడిపోతుంటే ఇలా చేయండి!



శీతాకాలం వచ్చిందంటే చాలు అనేక అనారోగ్య సమస్యలు చుట్టుముడతాయి. చర్మానికి సంబంధించిన సమస్యలే కాకుండా జుట్టు సమస్యలు కూడా వస్తుంటాయి. గాలిలో తేమ పెరగడంవల్ల జుట్టు పొడిబారడమే కాకుండా చిట్లి పోతుంటుంది. అయితే కొన్ని చిట్కాలు పాటించడంవల్ల జుట్టు రాలే సమస్య నుంచి బయటపడవచ్చని నిపుణులు చెబుతున్నారు. వాటిగురించి తెలుసుకుందాం. హెయిర్ మాస్క్ మంచిది. మందారపువ్వు, వేప, ఉసిరి వంటి ఆయుర్వేద మూలికలతో వీటిని తయారు చేసుకోవాలి. దీన్ని తలకు పట్టిస్తే జుట్టుకు బలం. కొబ్బరినూనెలో పొడి మూలికలను కలిపి హెయిర్ మాస్క్ వేసుకుంటే జుట్టు రాలిపోవడం తగ్గుతుంది. రాసుకునే నూనెను కూడా బాగా వేడిచేసి దాంతో మర్దనా చేసుకోవడం మంచిది. జుట్టు కుదుళ్లలో రక్తప్రసరణ జరిగి జుట్టు ఊడిపోకుండా, చిట్లిపోకుండా చూస్తుంది. ఒత్తుగా, నల్లగా పెరుగుతుంది. శీతాకాలం శరీరం, జుట్టు రెండింటినీ ప్రభావితం చేస్తుంది. కచ్చితంగా రోజుమొత్తం మంచినీరు ఎక్కువగా తీసుకుంటుండాలి. దీనివల్ల శరీరం డీహైడ్రేట్ కాకుండా ఉంటుంది. జుట్టు కుదుళ్లు పొడిబారకుండా ఉండాలంటే తగినంత నీరు తాగడం ఎంతో ప్రధానం. నీరు ఎక్కువగా తీసుకోవడంవల్ల శరీరం హైడ్రేట్ అయి రక్తప్రసరణ బాగా జరుగుతుంది. దీనివల్ల జుట్టు డ్రై అవకుండా ఉండటంతోపాటు శరీరం కూడా పగలదు. మంచి ఆహారాన్ని తీసుకుంటుండాలి. మినరల్స్, విటమిన్స్, ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలి. దీనివల్ల జుట్టుకు మంచి పోషణ అందుతుంది. ఆహారంలో ఆకు కూరలు, పండ్లు, కూరగాయలు, గింజలు ఉండాలి. వీటిని క్రమంలో తప్పకుండ తీసుకోవడం వల్ల శరీరం ఎంతో ఆరోగ్యవంతంగా తయారవుతుంది. దీనివల్ల ఎటువంటి వ్యాధులు శరీరం దరిదాపుల్లోకి కూడా రావు.

# కృష్ణం వందే..మధుర ఫలం

ఫైబర్, విటమిన్స్, యాంటీఆక్సిడెంట్స్ గని ప్యాషన్ ఫ్రూట్ (కృష్ణఫలం). దీనివల్ల ఆరోగ్య ప్రయోజనాలు ఎక్కువ. లోపల గింజలు కూడా ఎక్కువే. కృష్ణ ఫలాలు ఊదా, పసుపు రంగుల్లో లభిస్తాయి. ఈ పండు ప్రయోజనాలు..ఫినాల్స్ ఆక్సిడేటివ్ స్ట్రెస్‌కు వ్యతిరేకంగా పోరాడతాయి. దీర్ఘకాలిక రోగాల ముప్పును తగ్గిస్తాయి.కృష్ణఫలం తక్కువ ?గ్లైసిమిక్ ఇండెక్స్‌ను కలిగి ఉంటుంది. అంటే, వీటిని తింటే రక్తంలో చక్కెర స్థాయులు వేగంగా పెరగవన్నమాట. డయాబెటిస్ రోగులు కూడా తినొచ్చు.ఫైబర్ ఎక్కువ. దీంతో ఎక్కువసేపు కడుపు నిండినట్టు ఉంటుంది. పైగా మలబద్ధకం నుంచి ఉపశమనం లభిస్తుంది.కృష్ణఫలాల్లోని యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్-సి, ఇతర మూలకాల కారణంగా రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.పొటాషియం అపారం. ఇది గుండె ఆరోగ్యానికి మేలుచేస్తుంది. ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు రక్తనాళాల్లో కొలెస్ట్రాల్ పేరుకోకుండా నివారిస్తాయి.

# బీట్ రూట్ జ్యూస్ తాగండి.. అది తగ్గుతుంది



బీట్ అంటే బెంగాలీలకు వెజిటబుల్ చాప్. ఈ దుంప రసం శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. బాగా ఒత్తిడిగా ఉన్నప్పుడు మందు, వ్యాయామం, సాల్ట్ షేకర్ తో పాటు ఓ గ్లాసు బీట్ రూట్ జ్యూస్ తాగమని వైద్యులు చెబుతుంటారు. గ్లాసు రసం పోషకాహారాన్ని అందిస్తుంది. అంతేకాదు.. శక్తిని పెంచి వాపును తగ్గిస్తుంది. ఇస్కీమిక్ గుండె జబ్బులు, క్యాన్సర్‌ను కూడా నిరోధిస్తుంది. విటమిన్ బి6, విటమిన్ సి, కాల్షియం, ఐరన్, ఫైబర్, మాంగనీస్, పొటాషియం, కొన్ని ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. వీటిలో ఫైబర్ ఉంటుంది. జీర్ణక్రియను మెరుగుపరిచే పదార్థాలలో బీట్ రూట్ కూడా ఒకటి. మలబద్ధకం నుండి ఉపశమనానికి తోడ్పడతాయి. వివిధ కడుపు సమస్యలను తగ్గించే గుణం కూడా ఉంది. దీర్ఘకాలం నుంచి ఆర్థరైటిస్ సమస్యలతో బాధపడే వారికి బీట్‌రూట్ ఎంతో ప్రయోజనకరమైంది. 33 శాతం కీళ్లనొప్పుల సమస్యలు బీట్ రూట్ ను కొరకడం ద్వారా పరిష్కారమవుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇతర కూరగాయలతో పాటు దీన్ని కూడా సమానంగా ఉంచితే ఎంతో ప్రయోజనం ఉంది. వీటిని తినడం వల్ల కొన్ని రకాల క్యాన్సర్లను నివారించవచ్చు. బీట్ రూట్ లోని వర్ణద్రవ్యం శరీరంలో క్యాన్సర్ కారక కణాల పెరుగుదలను నిరోధిస్తుంది. అధిక రక్తపోటు గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. బీట్ రూట్ తినే అలవాటు ఉంటే ఆ ప్రమాదం తగ్గుతుంది. వీటిల్లో ఉండే నైట్రేట్లు రక్తపోటును తగ్గించడంలో సహాయపడతాయి. అదే సమయంలో గుండె జబ్బుల ప్రమాదం కూడా తక్కువగా ఉంటుంది.


# అద్భుతం.. క్షణాల్లో షుగరు తగ్గిపోతుంది

మధుమేహం అనేది దాదాపుగా అంటువ్యాధి స్థాయికి చేరుకుంది. ప్రపంచవ్యాప్తంగా 42 కోట్ల మందికి పైగా ప్రజలు షుగరు వ్యాధితో బాధపడుతున్నారు. భారతదేశంలో డయాబెటిక్ రోగుల సంఖ్య 10 కోట్లకు పైగా ఉంది. దీనికి చికిత్స లేదు. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించవచ్చు కానీ, దీనికి మందులు ఒకటేకాదు.. ఆహారం, జీవనశైలిలో మార్పులు కూడా చేసుకోవాలి. ఉల్లిపాయ మధుమేహం వంటి తీవ్రమైన వ్యాధుల నుండి చాలా వరకు విముక్తి ప్రసాదిస్తుందని ఒక సర్వేలో తేలింది. రక్తంలో చక్కెరను నియంత్రించడంలో ఉల్లిపాయ సారం అద్భుత ప్రభావాన్ని చూపుతుందని బ్రిటిష్ వెబ్‌సైట్ ఎక్స్‌ప్రెస్ వెల్లడించింది. మధుమేహాన్ని నియంత్రించడానికి మనకు అందుబాటులో ఉన్న చౌకైన మార్గం ఉల్లిపాయ రసం.




ఉల్లిపాయ రసం రక్తంలో చక్కెరను 50% తగ్గిస్తుంది. ఈ అధ్యయనం ప్రకారం ఉల్లిపాయ సారం మధుమేహంలో ఔషధాల వలె ప్రభావవంతంగా ఉంటుంది. ఎలుకలపై దీన్ని ప్రయోగించి చూడగా ఆశ్చర్యకరమైన ఫలితాలు వచ్చాయి. అమెరికాలో సైన్స్‌పై జరిగిన వార్షిక సదస్సులో శాస్త్రవేత్తలు ఈ పరిశోధనను సమర్పించారు. ఉల్లిపాయ రసం ఇచ్చిన ఎలుకలకు కూడా కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉన్నాయి. ఎటువంటి సమస్యలు ఎదురవలేదు. మధుమేహం వంటి అనేక సమస్యల నుంచి బయటపడటమే కాకుండా కొలెస్ట్రాల్‌ను దూరం చేయడంలో ఉల్లిపాయ ఎంతగానో సహకరిస్తుందని తేలింది. మధుమేహాన్ని నియంత్రించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి, క్రమం తప్పకుండా వ్యాయామం, పర్యవేక్షణ, బరువు నియంత్రణ, సమతుల్య ఆహారం చాలా ముఖ్యం అని నిపుణులు చెబుతున్నారు.

# రెడీ టు వేర్.. స్క్వేర్



ట్రెండ్‌తో కలిసి సాగాలి. గుంపులో మాత్రం కలిసిపోకూడదు. అలా మనల్ని మనం నలుగురిలో విభిన్నంగా చూపించుకోవాలంటే స్టేట్‌మెంట్ నగలకు మించిన మార్గం లేదు. అందులోనూ వైవిధ్యం కనబరిచేలా వస్తున్నవే స్క్వేర్ ఇయర్ రింగ్స్. నాలుగు పలకల చెవిపోగులు.. నాలుగందాల ప్రత్యేకం మరి!చెవిపోగులు రోజూ పెట్టుకునేవే. కానీ పార్టీలసమయంలో కాస్త ప్రత్యేకంగా ఉండేవాటినే ఇష్టపడతాం. అలా అని, ప్రతిసారీ భారీ నగల్ని ఎంచుకోలేం. అలాంటి సందర్భాల్లో ఇటు ప్రత్యేకంగా, అటు సింపుల్‌గా కనిపించేందుకు పనికొస్తాయి నాలుగు పలకల చెవిపోగులు. చుట్టూ నాలుగు కడ్డీలతో.. మధ్యలో ఖాళీగా కనిపించడం వీటి ప్రత్యేకత. నలుచదరానికి కిందివైపు మువ్వలు వేలాడేవీ, పూసలు జోడించినవీ, చుట్టూ రాళ్లు పొదిగినవీ వస్తున్నాయి. చెవి దుద్దు ఉండి కిందకి చదరం వేలాడేలా, హూప్స్ తరహావి, హ్యాంగింగ్ లాంటివి సైతం ఇందులో ఉంటున్నాయి.

చతురస్రమేనా..

దీర్ఘచతురస్రమూ ఈ తరహా చెవి పోగుల్లో తళుక్కుమంటున్నది.

బంగారంలో వజ్రాలు పొదిగినవి, వెండితో చేసినవి, ఫ్యాన్సీ మాడల్స్ కూడా కనువిందు చేస్తున్నాయి.

చుడీదార్ మీదకి కూడా బాగున్నా.. జీన్స్, మినీ ఫ్రాక్‌లకైతే ప్రత్యేకమైన లుక్ ఇస్తాయి.

నైట్ పార్టీ కోసమైతే ఈ తరహాలో వస్తున్న ఓవర్‌సైజ్డ్ ఇయర్ రింగ్స్ పర్‌ఫెక్ట్ మ్యాచింగ్. పార్టీ ఏదైనా సమ్‌థింగ్ స్పెషల్ కావాలనుకుంటే మాత్రం వీటిని ఎంచుకోవచ్చు. మొత్తానికి ఇలా, లెక్కల్లో కనిపించే చతురస్రం ఫ్యాషన్‌కి కొత్త ఫార్ములా అవుతున్నది!

# లగ్జరీ పర్సుల వెనుక ఇంత కథ ఉందా !


అమెరికాకు చెందిన మిషెలా పనెరో అభిరుచి ఉన్న డిజైనర్. న్యూయార్క్‌లోని ఓ కార్పొరేట్ సంస్థలో ఆకర్షణీయమైన కెరీర్ నిర్మించుకున్నారు. ఓసారి మిషెలా ఏదో పార్టీకి తయారవుతున్నారు. కానీ, ఆ సందర్భానికి తగిన పర్స్ ఏదీ కనిపించలేదు. మార్కెట్లో వెతికినా దొరకలేదు. దాంతో తానే ఓ పర్సు తయారుచేసుకున్నారు.అది అందరికీ నచ్చేయడంతో? 'రొసంటికా' బ్రాండ్‌ను స్థాపించి బ్యాగ్‌లు, నగలు రూపొందిస్తున్నారు. 15 ఏళ్లుగా రొసంటికా ఓ లగ్జరీ బ్రాండ్‌గా గుర్తింపు పొందింది. చూసే దృశ్యాలు, ప్రయాణించే ప్రదేశాలు, చుట్టూ ఉన్న ప్రకృతి? అన్నింటినీ ప్రేరణగా తీసుకుని తన ఉత్పత్తులను డిజైన్ చేస్తానని చెబుతున్నారు మిషెలా. భారతీయులు సైతం ఇష్టపడేలా పర్సులు, ప్రత్యేకించి బ్యాగులు తయారుచేస్తున్నారు. రొసంటికా ఉత్పత్తులు ఆన్‌లైన్‌లో కూడా అందుబాటులో ఉన్నాయి. కాకపోతే ధర కాస్త ఎక్కువ. అరవై నాలుగు వేల రూపాయల నుంచి లక్షా పాతికవేల వరకు ఖరీదు చేస్తున్నాయి.



# ప్రపంచంలో ఎంత పాతబడినా.. ఎన్ని చేతులు మారినా విలువ తగ్గని ఏకైక వస్తువు..

ఈ ప్రపంచంలో ఎంత పాతబడినా, ఎన్ని చేతులు మారినా విలువ తగ్గని ఏకైక వస్తువు డబ్బే! అందుకే, చాలామంది వీలైనంత ఎక్కువ డబ్బు సంపాదించాలని ఆరాట పడుతుంటారు!! ఈ కాసుల వేటలో సర్వశక్తుల్నీ ఒడ్డుతుంటారు. కోల్పోయేది ఏమీ లేనప్పుడు తెగించడంలో అర్థం ఉంది. కానీ, మేధస్సును మరిగించి, కాలాన్ని కరిగించి ఆర్జించిన సొమ్మును క్విక్ మనీ రేసులో కుమ్మరిస్తూ సమస్యలు కొనితెచ్చుకుంటున్నారు కొందరు. రెక్కలు పూర్తిగా తొడగకముందే రివ్వున ఎగిరి, శక్తిచాలక కుదేలవుతున్నారు. అడ్డాలనాడు బిడ్డలకు తల్లిదండ్రుల అండ ఉంటుంది. ఆ బిడ్డలే గడ్డాలనాడు తడబడితే.. ఆదుకునేవారు ఉండరు!!'పైసా కమానా నహీ.. బనాయా జాతా హై' ఓ వెబ్ సిరీస్‌లోని డైలాగ్ ఇది. 'పైసలను సంపాదించడం కాదు, సృష్టించాలి' అని అర్థం! ఈ తరం పోకడ అచ్చంగా ఇలాగే తయారైంది. పొదుపు మంత్రం పఠించడం మంచిదే! మదుపు చేయడమూ ఉన్నతమైనదే! కానీ, ఎంచుకున్న మార్గం ప్రధానం. చాలామంది ఉద్యోగంలో చేరింది మొదలు అలవికాని లక్ష్యాలను నిర్దేశించుకుంటున్నారు. కెరీర్ గాడిలో పడకముందే.. నయా గాడీ కొనడానికి ఉత్సాహం కనబరుస్తున్నారు. పెద్దలు వారిస్తే.. 'వాయిదా పద్ధతుంది దేనికైనా..' అని సర్దిచెబుతున్నారు. పెండ్లి, పిల్లల ముచ్చట తీరకముందే లంకంత ఇల్లు కొనేస్తున్నారు. చేతిలో నయా పైసా లేకున్నా? మూడు నెలల పే స్లిప్పులు, ఆరు నెలల బ్యాంకు స్టేట్‌మెంట్‌తో రుణ సదుపాయం పొంది.. ఉపాయంగా ఓ ఇంటివారవుతున్నారు. పాతికేండ్లకే వాయిదాల ఉచ్చులో చిక్కుకొని.. ఒత్తిళ్లతో కుస్తీ పడుతున్నారు.పైగా తామంతా జాగ్రత్తపరులమనీ, జీవితాన్ని ప్రణాళిక బద్ధంగా నిర్వహిస్తున్నామన్న భావన వ్యక్తం చేస్తుంటారు. అయితే, వీరిలో చాలామంది రోజులు గడిచే కొద్దీ 'అమ్మో! ఒకటో తారీఖు' అనుకుంటున్నారు. ఖాతాలో జీతం క్రెడిట్ అయ్యిందన్న ఆనందంలో ఉండగానే ఈఎమ్ఐ డెబిట్ సందేశాలతో వేతన జీవులు వేదనకు గురవుతున్నారు.వాయిదాల రావుల సంగతి కాసేపు పక్కన పెట్టి, ఈజీ మనీ కోసం వెంపర్లాడే క్రేజీ ఫెలోస్ గురించి చర్చించుకుందాం. డబ్బు విలువ బాగా తెలుసనే భ్రమలో ఉంటారు వీళ్లు. రూపాయి నాణెం నాటి దానికి కరెన్సీ కట్టలను పూయిస్తామని గప్పాలు కొడుతుంటారు. రిస్క్ లేనిదెక్కడా? అంటూ లెక్చర్లు దంచుతారు. అయితే వీరిలో చాలామందికి ప్రత్యక్షంగా పనిచేసే మేధస్సు ఉండదు. బుర్రలో తొలిచే ఆలోచనలు అమలుచేసే సామర్థ్యం అంతకన్నా ఉండదు. అప్పనంగా పైసలు రావాలంటే ఏం చేయాలో అని మాత్రం సదా అన్వేషిస్తూ ఉంటారు.మ్యూచువల్ ఫండ్స్, ఈక్విటీ వంటి లాంగ్‌టర్మ్ ఇన్వెస్ట్‌మెంట్స్ వీరికి బోరింగ్ సబ్జెక్టులు. ఓనమాలు తెలియకుండానే ట్రేడింగ్‌లో ట్రెండ్ సృష్టిస్తామని బీరాలు పలుకుతుంటారు. అనుకోకుండా ఒకరోజు లాభాలు కండ్ల చూడగానే.. ప్రతిరోజూ కాసులపంట పక్కా అని తీర్మానించుకుంటారు. పెట్టుబడికి నిధులు లేకపోతే ట్రేడింగ్‌లో కింగులమని చెబుతూ అందినచోటల్లా అప్పు చేస్తారు. అవగాహనా రాహిత్యం, మితిమీరిన విశ్వాసంతో తప్పటడుగు వేసి ట్రేడింగ్ గంట మోగిన నిమిషాల్లోనే సర్వం కోల్పోయి అప్పుల ఊబిలో కూరుకుపోతారు. స్టాక్ మార్కెట్‌పై పట్టులేకుండా స్టార్‌ను నమ్ముకున్న వారిలో చాలామంది పరిస్థితి ఇదిగో ఇలాగే తయారవుతుంది. అయినా, ఎప్పుడో ఒకసారి తగిలే జాక్‌పాట్ మత్తులో ప్రతిరోజూ రిస్క్ చేస్తూ రెస్ట్‌లెస్‌గా మిగిలిపోతుంటారు.చేతిలో సెల్‌ఫోన్ ఉంటే చాలు.. డబ్బులు సంపాదించొచ్చు అనే ధోరణి ఇంకొందరిది. ఆన్‌లైన్ గేమింగ్‌ను అల్లావుద్దీన్ దీపంగా భావిస్తున్నారు. బెట్టింగ్ యాప్స్‌తో నడమంత్రపు సిరి వస్తుందని ఆశిస్తున్నారు. అప్పు తెచ్చి మరీ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. దురదృష్టం వెక్కిరించడంతో బొక్కబోర్లాపడుతున్నారు. దీనికితోడు గతంలో అప్పు పుట్టాలంటే చెప్పులు అరిగేదాకా తిరగాల్సి వచ్చేది. ఇప్పుడు నిమిషాల్లో రుణాలు మంజూరు అవుతున్నాయి. అప్పులు తీర్చడానికీ అప్పులిచ్చే యాప్‌లు వచ్చేశాయి. క్రెడిట్ కార్డులు ఎలాగూ ఉన్నాయి. క్రెడిట్‌కార్డు నుంచి బ్యాంకు అకౌంట్‌కు నగదు బదిలీ చేసుకునే సౌలభ్యమూ ఉంది. ఇవన్నీ నేటి తరాన్ని ఈజీ మనీ దిశగా పరుగులు పెట్టిస్తున్నాయి. ఒక్కసారి ఈ చట్రంలో ఇరుక్కుపోయారో? పులిమీద స్వారీ చేసినట్టే! తాహతుకు మించి సాహసాలు చేస్తే.. బతుకు పెనం పైనుంచి పొయ్యిలో పడ్డట్టు అవుతుంది. ఇన్వెస్ట్‌మెంట్ చేయడం తప్పుకాదు. లాభనష్టాలు అంచనా వేయగలగాలి. నష్టపోతే? ఎలా బయటపడాలో తెలిసి ఉండాలి. పూర్తి అవగాహనతో చేసే వ్యవహారాలు ఆర్థికంగా మాత్రమే ప్రభావం చూపుతాయి కానీ, మీ వ్యక్తిత్వాన్ని, జీవితాన్ని తలకిందులు చేయవని గుర్తుంచుకోండి.






# కాంతార చాప్టర్ 1.. ఆ రికార్డు బ్రేక్ చేస్తుందా?



కన్నడ నటుడు రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంతో తెరకెక్కించిన పాన్ ఇండియా మూవీ కాంతార: చాప్టర్ 1 రీసెంట్ గా ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. బ్లాక్ బస్టర్ హిట్ కాంతార చిత్రానికి ప్రీక్వెల్ గా రూపొందిన ఆ సినిమా.. దసరా పండుగ సందర్భంగా అక్టోబర్ 2వ తేదీన వరల్డ్ వైడ్ గా థియేటర్స్ లో గ్రాండ్ గా రిలీజైంది. విడుదల అయిన ఫస్ట్ షో నుంచి కూడా సినిమా ఓ రేంజ్ లో సందడి చేస్తోంది. రిలీజ్ అయిన అన్ని సెంటర్స్ లో భారీ వసూళ్లను సాధిస్తూ దూసుకుపోతోంది. విడుదలై రెండు వారాలు అవుతున్నా.. ఇంకా బాక్సాఫీస్ వద్ద సాలిడ్ కలెక్షన్లు సాధిస్తోంది. దీంతో కాంతార ప్రీక్వెల్ రోజుకో సరికొత్త రికార్డును సృష్టిస్తూ సందడి చేస్తుందనే చెప్పాలి. ప్రపంచవ్యాప్తంగా రెండు వారాల్లో రూ.717 కోట్లు వసూలు చేసింది. ఈ మేరకు మేకర్స్ అధికారికంగా అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. తెలుగు రాష్ట్రాల నుంచి రూ.105 కోట్లకు పైగా రాబట్టి సత్తా చాటింది. కన్నడలో ఓ రేంజ్ లో కలెక్షన్స్ సాధిస్తోంది. బాలీవుడ్ లో అత్యధిక వసూళ్లను రాబడుతోంది. ఓవరాల్ గా రూ.800 కోట్ల దిశగా వెళుతోంది. అయితే ఇప్పుడు కాంతార చాప్టర్ 1.. 2025లో ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో హైయెస్ట్ వసూళ్లు సాధించిన మూవీగా నిలుస్తుందో లేదోనని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రస్తుతం ఆ రికార్డు.. బ్లాక్ బస్టర్ హిట్ చావా పేరు మీద ఉంది. కొన్ని నెలల క్రితం వచ్చిన ఆ సినిమా దాదాపు రూ.800 కోట్ల వసూళ్లు సాధించింది. శంభాజీ మహారాజ్ వీరగాథగా విక్కీ కౌశల్, రష్మిక మందన్న ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన ఆ చిత్రం.. అందరినీ ఫిదా చేసింది. రిలీజ్ అయిన అన్ని సెంటర్స్ లోనూ అదరగొట్టింది. ఇప్పుడు తెగల మధ్య సంఘర్షణ, ఆధ్యాత్మిక సంప్రదాయాలు, భూత కోల ఆచారాల మూలాల బ్యాక్ డ్రాప్ తో వచ్చిన కాంతార ప్రీక్వెల్ కూడా అంతే విధంగా అలరిస్తోంది. దీంతో కాంతార చాప్టర్ 1.. చావా రికార్డును బ్రేక్ చేస్తుందో లేదో అని అంతా వెయిట్ చేస్తున్నారు. అయితే దీపావళి కానుకగా పలు సినిమాలు థియేటర్స్ లో రిలీజ్ అయినా.. కాంతారకు సాలిడ్ వసూళ్లు వస్తున్నాయి. కాబట్టి మరికొన్ని రోజులపాటు కాంతార ప్రీక్వెల్ సక్సెస్ ఫుల్ గా థియేట్రికల్ రన్ కొనసాగించేలా కనిపిస్తోంది. మరేం జరుగుతుందో.. 2025 హైయెస్ట్ గ్రాసర్ గా నిలుస్తుందో లేదో చూడాలి.



# నీలి చీరలో మృణాల్ అందాల మాయ



సీతారామం' చిత్రంతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో 'సీత'గా సుస్థిర స్థానం సంపాదించుకుంది మృణాల్ ఠాగూర్. తొలి సినిమాతోనే అద్భుతమైన నటన, సంప్రదాయమైన అందంతో అందరినీ ఆకట్టుకుని, టాలీవుడ్?లో గోల్డెన్ లెగ్?గా మారిపోయింది. అప్పటి నుంచి తెలుగులో వరుస అవకాశాలు అందుకుంటూ కెరీర్?లో దూసుకుపోతోంది. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్?గా ఉండే ఈ బ్యూటీ, తాజాగా దీపావళి గ్లోతో మెరిసిపోతున్న ఫొటోలను షేర్ చేసింది. రాయల్ బ్లూ కలర్ శారీలో, దానికి మ్యాచింగ్?గా డిజైనర్ బ్లౌజ్ ధరించి ఎంతో హుందాగా, అందంగా కనిపిస్తోంది. "దివాలీ గ్లామ్ మోడ్ యాక్టివేటెడ్" అనే క్యాప్షన్?తో పండగ శోభను ముందే తీసుకొచ్చింది. ఆమె లుక్?కి, స్టైల్?కి ఫ్యాన్స్ ముగ్ధులవుతున్నారు. మృణాల్ ఠాగూర్ కెరీర్ హిందీలో మొదట టెలివిజన్ సీరియల్స్?తో ప్రారంభమైంది. 'కుంకుమ్ భాగ్య' వంటి పాపులర్ సీరియల్స్?తో హిందీ ప్రేక్షకులకు దగ్గరైంది. ఆ తర్వాత మరాఠీ, హిందీ సినిమాల్లో తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. అయితే, 'సీతారామం' ఆమె కెరీర్?ను మరో స్థాయికి తీసుకెళ్లింది. ఆ తర్వాత వచ్చిన 'హాయ్ నాన్న'తో మరో క్లాసిక్ హిట్?ను తన ఖాతాలో వేసుకుంది. ప్రస్తుతం మృణాల్ చేతినిండా సినిమాలతో బిజీగా ఉంది. హిందీలో 'పూజా మేరీ జాన్', 'సన్ ఆఫ్ సర్దార్ 2' వంటి చిత్రాలతో పాటు, టాలీవుడ్?లోనూ క్రేజీ ప్రాజెక్టులలో నటిస్తోంది. విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ నటిగా తనను తాను నిరూపించుకోవడానికి ప్రయత్నిస్తోంది. ఒకవైపు గ్లామరస్ పాత్రలతో, మరోవైపు నటనకు ప్రాధాన్యమున్న పాత్రలతో మృణాల్ ఠాగూర్ తనకంటూ ఓ ప్రత్యేకమైన ఇమేజ్?ను క్రియేట్ చేసుకుంటోంది. ఆమె అందం, అభినయం, సినిమా సెలక్షన్ చూస్తుంటే ఇండస్ట్రీలో లాంగ్? ఇన్నింగ్స్ ఆడటం ఖాయమనిపిస్తోంది.






# నేనేమీ పర్ఫెక్ట్ కాదు, తప్పులు చేశా! కానీ..



సౌత్ స్టార్ హీరోయిన్ సమంత వివిధ రీజన్స్ తో ఈ మధ్య ఎక్కువగా వార్తల్లో నిలుస్తున్నారు. మయోసైటిస్ కారణంగా సినిమాల నుంచి కాస్త బ్రేక్ తీసుకున్న సమంత, దాన్నుంచి కోలుకుని ఇప్పుడు మళ్లీ స్క్రీన్ పై సందడి చేయడానికి రెడీ అయ్యారు. కెరీర్లో బిజీ అయ్యేందుకు ప్రయత్నిస్తూ, అందులో భాగంగానే సినిమాలు, బ్రాండ్ ఎండార్స్‌మెంట్స్ తో బిజీ అవుతున్నారు. ఎన్నో ఎదురుదెబ్బలు తిన్నా రీసెంట్ గా ఎన్డీ టీవీ వరల్డ్ సమ్మిట్ లో పాల్గొన్న సమంత ఆ కార్యక్రమంలో తన కెరీర్ తో పాటూ పర్సనల్ విషయాల గురించి కూడా ప్రస్తావించారు. తన లైఫ్ లో జరిగిన ప్రతీదీ ప్రజల సమక్షంలోనే జరిగిందని చెప్పిన సమంత, హెల్త్ విషయంలో ఎంతో ఇబ్బంది పడ్డానని, అయినప్పటికీ ఆ టైమ్ లో తనపై ఎన్నో విమర్శలొచ్చాయని, సోషల్ మీడియాలో అలా ఉండబట్టే ఇలా జరిగిందని తీర్పులు కూడా ఇచ్చేశారని, తన లైఫ్ లో జరిగే వాటికి తనక్కూడా ఆన్సర్ తెలియదని, కానీ వాటి గురించే మాట్లాడాల్సి వస్తుందని, తానేమీ పర్ఫెక్ట్ కాదని, తాను కూడా జీవితంలో తప్పులు చేసి ఉండొచ్చని, ఎదురుదెబ్బలు తిన్నానని, కానీ ఇప్పుడు బెటర్ అయ్యానని చెప్పుకొచ్చారు సమంత. అందుకే పుష్పలో ఐటెం సాంగ్ చేశా ఎంత స్టార్ హీరోయిన్ అయినప్పటికీ సమంత ఇమేజ్ కు మేకింగ్ కంటే సెల్ఫ్ ఛాలెంజ్ కోరుకుని అందులో భాగంగానే పుష్పలో ఐటెం సాంగ్ చేసినట్టు చెప్పుకొచ్చారు. ఐటెం సాంగ్ చేయాలనే డెసిషన్ తన పర్సనల్ అని, ఆమె పేర్కొన్నారు. పట్టించుకోవడం మానేశా తాను సెక్సీగా ఉంటానని తనకే అనిపించలేదని, అందుకే డైరెక్టర్లు కూడా తనకు బోల్డ్ క్యారెక్టర్లు ఇవ్వలేదని చెప్పిన సమంత, పుష్పలో ఐటెం సాంగ్ దాన్ని ఛాలెంజ్ గా తీసుకుని తన తోడవ్వాలని సమంత సూచించారు. కాగా సమంత ఆఖరిగా సిటాడెల్ లో కనిపించారు.






Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**